 


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు 11


## 14న జరిగే రాష్ట్ర బంద్‌లో

# ప్రతి ఒక్కరూ అగ్గిలామండాలి

- ఆధిపత్య కులాలకు మన ఆర్తనాదాలు వినపడడం లేదు
- చరిత్రలో ఎప్పుడూ జరగని బంద్, జరగాలి
- బీసీలకు ఇది చీకటి రోజు
- 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్‌దే
- అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లి మకాం పెట్టాలి
- గవర్నర్ సంతకం తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ గురించి ఆలోచించాలి
- ఈ దేశంలో బీసీలు బిచ్చగాళ్ళు కాదు
- ఆత్మగౌరవ పోరాటం చట్టసభల వరకు సాగాలి
- నిరంతర ఉద్యమాలతో కాంగ్రెస్‌ను వెంటాడుతాం
- సమావేశంలో నేతల ధ్వజం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఈనెల 14న తలపెట్టే రాష్ట్ర బంద్ లో ప్రతి ఒక్కరూ అగ్గిలామండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, తెలంగాణ ఉద్యమ నేత చెరుకు సుధాకర్ గౌడ్, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవీందర్ గౌడ్ లతో కలిసి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియను ఆరు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక, ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఎన్నికలను వాయిదా వేయడాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆగ్రహించారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుందనీ ఆరోపించారు.

మిగతా 2లో

## మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల

# స్పెషల్ డ్రైవ్ ...

### దీప్తిశ్రీ నగర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు





చందానగర్,మేజర్ న్యూస్ : ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ సిఐ పోలీసులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో దీప్తి శ్రీనగర్ రోడ్ ఫూట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను ట్రాఫిక్ సిఐ సిబ్బందితో తొలగించారు.అనంతరం ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గుంతలను పూడుస్తూ... ప్రయాణ చింతలను తీరుస్తూ

- వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం
- రాత్రిపూట కూడా కొనసాగుతున్న పనులు
- నేటి వరకూ 14 వేల 112 పైగా గుంతలను పూడ్చివేత
- ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్
- వారం రోజుల్లో నగరంలో గుర్తించిన మొత్తం గుంతలు పూడ్చేలా కార్యాచరణ





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది.
వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వంద శాతం గుంతలు పూడ్చడం పై ప్రత్యేక దృష్టి పెట్టారు.

మిగతా 2లో


ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, శేరిలింగంపల్లి ప్రజలకు
13 వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
13th ANNIVERSARY CELEBRATIONS
SPECIAL OFFERS
BUY BIRYANI GET 1 COOL DRINK FREE
Note: Offer Validity From 10-10-2025 to 17-10-2025
MRCB® TAKE AWAY - EAT AWAY NON-VEG SUPER MARKET
చందానగర్
మావద్ద: ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ కూడా లభించును.
Beside Lingampally Bus Stop Main Road, CHANDANAGAR, Hyd-50.
For More Details Contact : 9697979745
T.S. RAO - 8686864445 | M.M. RAO - 8341954828

## 14న జరిగే రాష్ట్ర బంద్‌లో

# ప్రతి ఒక్కరూ అగ్గిలామండాలి

**మొదటిపేజీ తరువాయి...** బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ,బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని అన్నారు. కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ కోరాలని డిమాండ్ చేశారు. మండల కమిషన్ తరహాలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలతో తెలంగాణను స్తంభింప చేస్తామని అన్నారు. అన్ని పిటిషన్లను రెండు రోజులపాటు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావుడిగా ఎందుకు తీర్పు ఇచ్చారని కృష్ణయ్య ప్రశ్నించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. బీసీలకు ఇది చీకటి రోజుగా అభివర్ణించారు. బుధవారం నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉ%శీ%దే అన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చిందని ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మధుసూదనా చారి మాట్లాడుతూ.. బీసీలు బిచ్చగాడు కాదని పాలనలో వాటాదారులని గుర్తు చేశారు. చట్టాలు చేసే స్థానంలో బీసీలు ఉండాలని కోరారు. ఆధిపత్య కులాలు మన ఆస్త నాదాలు వినడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ద్రోహానికి వ్యతిరేకంగా యావత్ బీసీ సమాజాన్ని కదిలించాలని అన్నారు. ఊరురా స్పందన తెలుపుతాం, దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుందనీ వెల్లడించారు. ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదని ఆరోపించారు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నేతలు నీల వెంకటేశ్ , అంజి యాదవ్ , చెరుకు మణికంఠ, రాజునేత, పగిల సతీష్ , రాందేవ్ , నిఖిల్, భాగ్యలక్ష్మి, నరేందర్ ,జగన్, రామ్మోటి, మేకల రాముల యాదవ్, అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడుస్తూ... ప్రయాణ చింతలను తీరుస్తూ



**మొదటిపేజీ తరువాయి...** రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

అక్టోబర్ 10 వ తేదీ నాటికి నగరంలో మొత్తం 16,541 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 14,112 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 771 క్యాచ్ పిట్స్ రిపేర్లు, 367 కవర్ రీప్లేస్‌మెంట్లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.

జోన్ల వారీగా వివరాలు: ఎల్.బి.నగర్ జోన్‌లో 2,743 గుంతను, చార్మినార్ జోన్‌లో 2,235 ,ఖైరతాబాద్ జోన్‌లో 1,987, శేరిలింగంపల్లి జోన్‌లో 1,576 ,కూకట్‌పల్లి జోన్‌లో 2,308,

సికింద్రాబాద్ జోన్‌లో 3263 మొత్తం 14,112 గుంతలను పూడ్చడం జరిగింది. యుద్ధప్రాతిపదికన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ :

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో , నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా , ట్రాఫిక్ జామ్ లు కాకుండా రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం.వచ్చే వారం రోజుల్లో అన్ని గుంతలు పూడ్చే లక్ష్యంగా ముందుకుసాగుతున్నాం.

## హిందూ పురాణాల్లో అట్లతద్ది పండుగకి విశేషమైన ప్రాధాన్యం ఉంది : పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్ లో కిందికుంట పార్క్ వాకర్స్ అసోసియేషన్ చుట్టుపక్కల కాలనీల మహిళ ల ఆధ్వర్యంలో నిర్వహించిన అట్లతద్ది కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హిందూ పురాణాల్లో అట్లతద్ది పండుగకి విశేషమైన ప్రాధాన్యం ఉంది అని అన్నారు. ఆశ్వయుజ బహుళ తదియ నాడు ఈ అట్లతద్ది జరుపుకుంటారు అని అన్నారు. దీనినే ఉయ్యాల పండుగ అని, గోరింటాకు పండుగ అని కూడా అంటారు. ఉత్తరాది వాళ్లు కర్వా చౌత్ గా జరుపుకుంటారు అని అన్నారు. ఈ రోజున ప్రధానంగా గౌరీదేవిని ఆరాధిస్తారు అని కింది కుంట పార్క్ లో మహిళ సోదరీమణులు అంగరంగ వైభవంగా అట్లతద్ది కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా అని



తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీల వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు కాలినడకన బయలుదేరిన అయ్యప్ప భక్తుడు విజయ్ గురు స్వామి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :

అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడక బయలుదేరారు ఓ భక్తుడు. 21వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ఇంద్ర గాంధీపురం కు చెందిన విజయ్, శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో సనత్ నగర్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి ఇరుముడి కట్టారు. అనంతరం ఫతేనగర్ శివాలయంలో అన్నప్రసాదం స్వీకరించి శుక్రవారం సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఏలిజాల యాదగిరి గురుస్వామి, శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి ఆర్ కే రాజు గురు స్వామి, శ్రవణ్ స్వామి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ మేడిపల్లి అధ్యక్షునిగా సింగోజి శ్రీనివాసచారి

### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అఖిల భారత విశ్వకర్మ మహాసభ మేడిపల్లి మండల అధ్యక్షునిగా సింగోజి శ్రీనివాసచారి నియమితులయ్యారు. ఈ మేరకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్ కాలనీలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం నియామక పత్రం అందజేశారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ గ్రామ కమిటీలు వేయడం ద్వారా సంస్థను మరింత పటిష్టం చేసి విశ్వకర్మ అభ్యున్నతి, హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా జగన్నాదం సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మిరుదొడ్డి మండల అధ్యక్షులు రాచపల్లి శ్రీధర్, వడ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఎస్ఎన్‌డిపి అధికారులు,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతేకాకుండా మియాపూర్, చందానగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు, ప్రయాణికులకు, వాహనదారులకు ఈ కాలువ నిర్మాణం లబ్ధి చేకూర్చుతుందని పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి డీఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణా మాఫీ చేయండి

### మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు చేనేత కార్మిక సంఘం వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః చేనేత కార్మికుల రుణ మాఫీ చేస్తామని ప్రకటించి ఏడాది దాటిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే రుణమాఫీ చేయాలని చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు రుణ మాఫీ చేయాలని, సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,చేనేత భరోసా పథకం అమలు చేయాలని కోరుతు కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులు వనం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు పర్శాల చంద్రశేఖర్ లతో కూడిన చేనేత కార్మిక సంఘం బృందం చేనేత శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కమీషనర్ శైలజారామయ్యర్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. చేనేత కార్మికులకు రుణ మాఫీ చేయడం కోసం ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని, దానికి సంబంధించిన బడ్జెట్ విడుదల చేయాలని, హ్యాండ్ లూమ్ టెక్స్‌టైల్ శాఖకు ప్రభుత్వం నిధులు జమ చేయగానే చేనేత కార్మికుల అకౌంట్‌లలో జమ చేస్తామని కమీషనర్ తెలియజేశారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్‌తో ప్రతినిధుల బృందం అరగంట చర్చించి చేనేత కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరించే విధంగాచూడాలని వివరించారు.

## లైబ్రరీ 'శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి 'ఆశీస్సులకోసం...!!

# లైబ్రరీకి వ చ్చిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీకి వచ్చారు.ప్రాంగణంలో ఉన్న శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. హైదరబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులకోసం వచ్చిన నవీన్ యాదవ్‌ను ఆత్మీయంగా ఆహ్వానించి సత్కరించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే విజయమని ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేసారు.జూబ్లీహిల్స్ అభివృద్ధికి విశేష కృషిచేసిన ఉపేందర్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌నుండి కాంగ్రెస్ సీట్ ఆశించారు.కానీ అది రాకపోవడంతో అధిష్టానం హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గా నామినేట్ చేసి ఉపేందర్‌రెడ్డిని బుజ్జగించింది. ఈసారి కూడా ఉపేందర్‌రెడ్డి టిక్కెట్ ఆశించినట్లు తెలుస్తుంది. లైబ్రరీకి వచ్చిన నవీన్ యాదవ్ ను ఉపేందర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించడం విశేషంగా చెప్పవచ్చు.పలువురు నిరుద్యోగ యువత కూడా నవీన్‌రెడ్డి ని కలిసి అభినందించారు. పలువురు కాంగ్రెస్‌నేతలు నవీన్ యాదవ్‌తో పాటు లైబ్రరీకి వచ్చారు.

## మాగంటి సునితను ఆశీర్వదించండి : సతీష్ గౌడ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత 10 సంవత్సరాల నుండి మీ నాయకుడు దివంగత నేత మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు అంధించిన సేవలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని ఆ పార్టీ నేత, ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్ డివిజన్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీ, ఛత్రపతిశివాజీ నగర్, బంజారానగర్ బస్తీలలో పార్టీ నేతలతో కలిసి సతీష్ గౌడ్ పాదయాత్ర చేశారు. ఈ మేరకు ఆయన అంటింటికి వెళ్లి కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీల కార్డులను అందజేస్తు ఆరు గ్యారెంటీలలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏఏ పథకాలు అమలు పరుస్తుందో పరిశీలించి ప్రజా సంక్షమమే ఎజండాగా మీకు సేవలు అందించిన బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి గోపీనాథ్ సతీమణి సునితా మాగంటిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'రాగ'వర్షిణి...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'రాగసప్తస్వర రాగవర్షిణి' వ్యవస్థాపకులు రాధికశర్మ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి త్యాగాయగానసభలో జరిగింది రవిశంకర్, శ్యామల దివాకర్ల,తంగిరాల లక్ష్మి, కేఎస్ఆర్ శాస్త్రి, నాగరాజు, సీతా,లక్ష్మి, లతాకుమారి తదితరులు సినీగీతాలను మధురంగా ఆలపించి అబ్బురపరిచారు!మరిపించారు

## 25న హైద్రాబాద్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హైదరాబాద్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఈ నెల 25-10-25 న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో నిర్వ హించ నున్నట్లు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కాలేరు శ్రీనివాస్ అసోసియేషన్ సమావేశం లో తెలిపారు. జూనియర్ మెన్ మరియు ఉమెన్, సీనియర్ మెన్ మరియు ఉమెన్ పాల్గొనవలసి క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకొని రావాలని పోటీలు పొద్దున్న 8 గం. ప్రారంభం అవుతాయని క్రీడాకారులు సంప్రదించవలసిన సెల్ నెం.9866187141 ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పిడి గోపాల్, ట్రెజరర్ వేణుగోపాల్, కోచ్ శివ, కోచ్ శ్రవణ్ కుమార్, కోచ్ రాజు, పాల్గొన్నారు.



## TENDER NOTICE

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608,Chitrapuri Colony invites "EXPRESSION OF INTEREST" for construction of 1 basements and 1stilt for Residential apartments, G+12 Upper building at Dr.M.Prabhakara Reddy Chiitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderbad - 500 104 in around 4000 Sq.yards area in Chitrapuri Colony premises.

Interested parties can obtain "application form set" from the Housing Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft (non-refundable) for Rs.10,000/- for each application in favour of "TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED" payable at Hyderabad.

Sale of application from 11-10-2025 to 17-10-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 24-10-2025 3.00 PM.

Opening of application Bids on 24-10-2025 4.00 PM.

Sd/- **(P.Satyanarayna Dora),** Secretrary, Date: 10-10-2025
Contact Cell.No. 9381970297
Email: Chitrapuricolony@gmail.com

**IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT AT L. B NAGAR**

O. S. NO. 1195 OF 2025

BETWEEN:
Smt Koppula Sarada Vani and others ...Plaintiff
AND
The Tahsildar/MRO, Uppal Mandal and all concerned ...Defendants
To
All Concerned

Please take notice that the Plaintiffs herein have filed Suit for declaration of legal heirs of Late Koppula Mani Sudhakar, for the purpose of legal status against Defendant & all concerned, stating that they are the Legal heirs of Late Koppula Mani Sudhakar. The said 0.S.No. .No. 1195 of 2025 is posted on 20-11-2025 before the Hon'ble II. Addl. Junior Civil Judge Cum VI Addl. Judicial Magistrate of First Class, Medchal Malkajgiri District at L.B.Nagar for appearance, therefore anybody who is having objection for granting such legal Status is hereby directed to file their objections before the said court on 20-11-2025 either in person or through an advocate, duly instructed at 10:30 A.M or else the matter will be decided on its merits.

( BY ORDER OF THE COURT )
Sd/- **R.RAJENDRA PRASAD K.MOGULAPPA, K.SRINIVAS RAO & M.KIRAN BABU,** Advocates
H.No.3-6-69/113/13, Plot No.92
Sri Giri Nilayam. 2nd Floor.
Avanthinagar Basheerhagh,
Hyderahad-29.
Ph: 040-40021552 Cell: 9848511569.

**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**

O.S. NO. 3777 OF 2025

BETWEEN:
K. SHOBA & another ...PLAINTIFFS
AND
The TAHSILDAR & ALL CONCERNED ...DEFENDANTS
To,
All concerned

The public in general are hereby informed that SMT. K. SHOBA, Plaintiff No.1 in the above OS had filed the above OS to declare her and Plaintiff No.2 as the legal heir of Sri. Late Kyatham Venkatesham, the present OS stands posted on 24-10-2025, if anybody is having any dispute/objections, they may appear before the Hon'ble III Junior Civil Judge, City Civil Courts at Hyderabad and submit their grievances. You are hereby directed to appear in this court in person or by a pleader duty instructed on the 24TH day of October, 2025 at 10:30 am before this Hon'ble court III Junior Civil Judge, City Civil Courts at Hyderabad and submit your grievances.

// by order of the court //
M/s **S K KHALEEL QUADRI & ADVOCATES ASSOCIATES**
#APEX LEGAL BUREAU, BANJARA HILLS, HYDERABAD, TELANGANA.
DIAL : +91 9866632104
COUNSEL FOR PLAINTIFFS


## 'ఎర్రగొల్ల శ్రీనివాస్'కు 'సాలూరి' పురస్కారం!-డా.ఎంకే రాము

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రసమయి సంస్థ వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ఆధ్వర్యంలో 'సాలూరి' ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం త్యాగరాయగానసభలో వైభవంగా జరిగింది. సంగీత సమ్రాట్ డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు103వ జయంతి మహోత్సవం జరిగింది. ఆధ్యాత్మికవేత్త, గాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్‌కు 'సాలూరి ప్రతిభా పురస్కారం ప్రదానం చేసారు. ముఖ్యఅతిథిగా జస్టిస్ బి.చంద్రకుమార్, డా.సముద్రాల వేణుగోపాలాచారి, రసమయి వ్యవస్థాపకులు డాక్టర్ ఎంకే రాము, సాలూరి వాసూరావు, పీవీ సాయిబాబా -అతిథులుగా పాల్గొన్నారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందించారు. డా. సాలూరి స్వరపరచిన అపురూపమైన గీతాలగానం అలరించింది.



## TENDER NOTICE

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608,Chitrapuri Colony invites "EXPRESSION OF INTEREST" for construction of Residential Apartment at Dr.M.Prabhakara Reddy Chiitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderbad - 500 104 in around 4000 Sq.Yards area in chitrapuri Colony Premises.

Interested parties can obtain "application form set" from the Housing Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft (non- refundable) for Rs.10,000/- for each application in favour of "TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED" payable at Hyderabad.

Sale of application from 11-10-2025 to 17-10-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 24-10-2025 3.00 PM. Opening of application Bids on 24-10-2025 4.00 PM.

Sd/- **(P.Satyanarayna Dora),** Secretrary, Date: 10-10-2025
Contact Cell.No. 9381970297
Email: Chitrapuricolony@gmail.com

## TENDER NOTICE

TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED Regd.No.TBC-608, Chitrapuri Colony invites "EXPRESSION OF INTEREST" for construction of RCC retaining Wall and development works (approximately 12,600Sq.Mts.) in Chitrapuri Premises at Dr.M.Prabhakara Reddy Chiitrapuri Colony, ManikondaJagir (Post), Gandipet (M), Hyderbad - 500 104.

Interested parties can obtain "application form set" from the Housing Society office at Chitrapuri Colony on all working days from 10.30 AM to 5.00 PM by submitting Demand Draft (non-refundable) for Rs.10,000/- for each application in favour of "TELUGU CINE WORKERS CO-OPERATIVE HOUSING SOCIETY LIMITED" payable at Hyderabad.

Sale of application from 11-10-2025 to 17-10-2025 on all working days from 10.30 AM to 5.00 PM.

Last date for submission of application is up to 24-10-2025 3.00 PM.

Opening of application Bids on 24-10-2025 4.00 PM.

Sd/- **(P.Satyanarayna Dora),** Secretrary, Date: 10-10-2025
Contact Cell.No. 9381970297
Email: Chitrapuricolony@gmail.com

# ఈఎస్సి ఐ లో మధ్యప్రదేశ్ ఇంజనీర్లకు గ్రాండ్ వాటర్ రీఛార్జ్ టెక్నిక్ పై శిక్షణ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ డాక్టర్ సుహాస్ దేశ్ముఖ్ - నిపుణులైన ఫ్యాకల్టీలతో ఎస్కీ శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్ రావు అన్నారు**







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ అనేది ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన విభిన్న పారిశ్రామిక వృత్తులలో శిక్షణ మరియు మార్గదర్శక సలహాలను అందిస్తుందని, ఆల్ ఇండియా ట్రేడ్ పరీక్షలను నిర్వహిస్తూ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు జాతీయ ట్రేడ్ సర్టిఫికేట్ ఇస్తామని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ సుహాస్ దేశముఖ్ అన్నారు. గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో శుక్రవారం రోజు జరిగిన గ్రౌండ్ వాటర్ రీ చార్జ్ టెక్నిక్స్ అండ్ మేనేజ్మెంట్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో అయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ఆశించిన విధంగా వ్యక్తుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచడం ద్వారా, ఉపాధి అవకాశాలను గణనీయంగా పెరుగుతాయన్నారు. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ఫిట్టర్, ప్లంబర్ ఎలక్ట్రిషియన్, మోటార్ వెహికిల్, రిఫ్రిజరేషన్ ఎయిర్ కండిషనింగ్, ఎలక్ట్రానిక్స్, టూల్ అండ్ డై మేకింగ్ లాంటి వృత్తులతో పాటుగా నాన్-ఇంజనీరింగ్ వృత్తు లైన ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ హాస్పిటాలిటీ తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో దేశంలోని లక్షలాది మంది పేద మధ్య తరగతి కుటుంబాలు ఈ వృత్తులపైనే ఆధారపడుతూ జీవిస్తున్నారన్నారు. శిక్షణ అనే పదానికి చివర అనే పదం ఉండదని, అన్ని రకాల వృత్తి ఉద్యోగాల్లో పనిచేస్తున్నవారందరూ కూడా శిక్షణ ద్వారా ఎప్పటికపుడు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ఉద్యోగులకు గత నలభై ఏళ్లుగా శిక్షణ ఇస్తున్న సంస్థ దేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఒక్కటే ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఎస్కీ సేవలను ఆయన అభినందించారు

సమావేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన 33 మంది జియోలజిస్టులకు, ఇంజనీరింగ్ సిబ్బందికి గత అయిదు రోజులుగా గ్రౌండ్ వాటర్ రీ ఛార్జ్ టెక్నిక్స్ పై సీనియర్ ఫ్యాకల్టీలతో శిక్షణ ఇచ్చామన్నారు. రాజీవ్ గాంధీ మిషన్ ఫర్ వాటర్ షెడ్ మేనేజిమెంట్ కింద మధ్య ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎస్కీ విజయవంతం చేసిందన్నారు. ఒక్క వాటర్ షెడ్ కార్యక్రమాలే కాకుండా పవర్ అండ్ ఎనర్జీ, సివిల్ ట్రాన్స్ పోర్టేషన్,మైనింగ్ తదితర పన్నెండు రకాల విషయాలపై నిపుణులైన ఫ్యాకల్టీలతో ఎస్కీ శిక్షణ ఇస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు

అయిదు రోజుల శిక్షణలో గ్రౌండ్ వాటర్ డేటా కలెక్షన్, ఎనాలిసిస్. జియో ఫిజికల్ సర్వేస్, ఆర్టిఫీషియల్ రీ ఛార్జ్ సైట్స్, గ్రౌండ్ వాటర్ కెమికల్ క్వాలిటీ తదితర విషయాలపై సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా శిక్షణ ఇప్పించడంతో పాటుగా శిక్షణకు వచ్చిన అభ్యర్థులకు జూబిలీ హిల్స్ లోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్, జె,ఎన్ .టి. యు లోని గ్రౌండ్ వాటర్ రీ ఛార్జింగ్ స్ట్రక్చర్స్, సిద్దిపేట జిల్లా దుబ్బాకలో గ్రౌండ్ వాటర్ మేనేజిమెంట్ స్ట్రాటజీస్ స్టడీ చేయడం కోసం అభ్యర్థులందరినీ ఫీల్డ్ విజిట్ తీసుకెళ్లినట్లు ఎస్కీ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ ఫ్యాకల్టీ జి. నరేష్ తెలిపారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్ బి.వి. రావు, సాయి కిషోర్, ఆఫీసర్ ఇంచార్జ్ ఎం. కవిత తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

- అగ్రవర్ణ పార్టీలన్ని ఒక గూటి పక్షులే
- అగ్రవర్ణాల కుట్రలను బడుగులు ఇప్పటికైనా గుర్తించాలి
- తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం ప్రారంభం
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అందుకు నైతిక బాధ్యత వహించి ఆయన రాజీనామా చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. అగ్రవర్ణ పార్టీలు, నాయకులంతా ఒకే గూటి పక్షులేనని మరోసారి నిరూపణ అయిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో పని చేస్తున్న బిసి నాయకులందరూ కలిసికట్టుగా పని చేయడానికి స్వచ్ఛందంగా బిసి ప్రజల ముందుకు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలో గ్రామ గ్రామాన బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం రాబోతుందని అజయ్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. అగ్రవర్ణ పార్టీలు చేసే కుట్రలను ఇప్పటికైనా బిసిలు, బిసి సమాజం మొత్తం పసిగట్టాలని ఆయన సూచించారు. బిసి సంఘాలన్ని ఐక్యంగా ఏర్పడి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్-1లో ర్యాంకర్‌ను సాధించిన ధనసిరి దివ్యను ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రూప్-1లో ర్యాంకర్‌ను సాధించిన ధనసిరి దివ్యకు ఏక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఏక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగంను సాధించినందుకుగాను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌కు గ్రూప్-1 ర్యాంకర్ ధనసిరి దివ్య,ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1లో ఉద్యోగం సాధించడం ఎంతో అభినందనీయమని,ఎంతో కష్టపడితేనే గ్రూప్-1లో ర్యాంక్‌ను సాధించడం సాధ్యమని, ధనసిరి దివ్య గ్రూప్-1లో సత్తాచాటి అసిస్టెంట్ ఏక్సైజ్ సూపరింటెండెంట్ ఉద్యోగం సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ప్రత్యేకంగా ధనసిరి దివ్యను ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## రవీంద్ర భారతిలో నిర్వహించిన సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి పూల మొక్కను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రవీంధ్ర భారతిలో శుక్రవారం ఆర్.టి.ఐ.పై నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్,సభ్యులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అద్వితీయం నృత్య దీక్షాలయ కూచిపూడి నృత్య కళ ఉపాసన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : ప్రముఖ కూచిపూడి నాట్య శిక్షణ సంస్థ నృత్య దీక్షాలయ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులచే కళా ఉపాసన పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. తొలి రోజు గణపతిని స్తుతిస్తూ.. చెన్నై కి చెందిన నాట్య గురువు కల్పన శ్రీనివాస్ శిష్యురాలు నిత్య ధవళ, సౌర్యం అంశంగా సూర్యున్ని స్మరిస్తూ హైదరాబాద్ కు చెందిన నాట్య గురువు లక్ష్మీ శంకర్ శిష్యురాలు జి. వేద,కౌమారం అంశం గా కుమార స్వామిని స్మరిస్తూ కేరళకి చెందిన బాలకృష్ణన్ శిష్యురాలు గౌతం మహేశ్వర్, వైష్ణవి అంశంగా విష్ణువును స్తుతిస్తూ పద్మావని జై కిషోర్ శిష్యురాలు సాత్విక రెడ్డి, శాక్తం అంశం గా శక్తిని స్తుతిస్తూ చావలి బాలా త్రిపుర సుందరి శిష్యురాలు సౌమ్య, శైవం అంశం గా శివుని స్తోత్రం చేస్తూ కొత్తగూడెం కు చెందిన సీతా మహాలక్ష్మి శిష్యురాలు మనీష నాట్య ప్రదర్శన చేసి ప్రేక్షకుల్లో అధ్యాత్మిక భావన కలిగించారు రెండవ రోజు దీక్షితులు ,అమృతా లాహిరి లాస్య కల్ప షర్మిలా విశ్వాస్ తదితరులు నాట్య ప్రదర్శన లు తాత్విక భావన కలిగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నాట్య గురువు అరుణ బిక్షూ, సంధ్యా రాజు పాల్గొని ప్రసంగించారు. నృత్య దీక్షాలయ సంస్థ నిర్వాహకురాలు లక్ష్మీ శంకర్ మంచి ప్రయత్నం చేసి రెండురోజుల పాటు కూచిపూడి నృత్య ప్రక్రియలో పలువురు నృత్య ప్రదర్శనతో నాట్యంలో అధ్యాత్మిక భావన కలిగించారని పేర్కొన్నారు. భారతీయ కళలను భవిష్యత్ తరాలకు అందించాలని ఆకాంక్షించారు.

# సమాన పనికి సమాన జీతం ఇవ్వాలి

**-ఎమ్మెల్యే 'మర్రి'కి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ లో విధులు నిర్వర్తిస్తున్న తమకు సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. అదే విధంగా ఉద్యోగాల క్రమబద్ధీకరణ అంశాన్ని పరిష్కరించాలన్నారు. శుక్రవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పు ( యాక్ట్ 8558 %శీట% 2018) ప్రకారం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుం టామని, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకట రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం కాలేజ్ సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ అపర్ణా చతుర్వేది ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యు అండ్ మీ సైకాలజీ కన్సల్టేషన్ సర్వీసెస్ నుంచి డాక్టర్ ఉమా కవిత కొత్తగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, ప్రొఫెసర్ నాగేంద్ర, రమాదేవి, గీతా నాయక్, ఉమారాణి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసికంగా దృఢంగా ఉంటే ఏదైనా సాధించగలం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఎవరైతే మానసికంగా దృఢంగా ఉంటారో వారు ఏదైనా సాధించగలరని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినో త్సవాన్ని పురస్కరించుకుని నేరేడ్ మెట్ జి.కె. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగా హన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానసికంగా దృఢంగా ఉండ గలిగితే ప్రపంచాన్ని కూడా జయించవచ్చున న్నారు. శారీరక అంగవైక ల్యం ఒక లోపం కావచ్చు గాని, మానసికంగా బలంగా ఉంటే దేనినైనా సాధించవచ్చునని ఎందరో ప్రతిభావంతులు ఇప్పటికే నిరూపిం చారని తెలిపారు. విద్య, క్రీడా, రాజకీయ ఇతర రంగాల్లో దేనిలోనైనా తమ లక్ష్యాన్ని సాధిం చాలంటే మానసికంగా ధృడంగా ఉండటం అత్యవసరమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జనాల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచే కార్యంలో భాగస్వాము లవడం గర్వకారణమని, ఈ కార్యక్రమ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. మీకు, ప్రజలకు ఎలాంటి సహాయ సహకారా లు అవసరమైనా తాను ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ
కార్యక్రమంలో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్. ప్రొఫె సర్ పఠాన్ ఉమర్ ఖాన్, తెలంగాణ సైకాలజి స్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోత్కు రి రామచందర్, ప్రముఖ సైకియాట్రిస్ట్ డా. దొంతుల ప్రవీణ్, టీపీఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు అలియా పర్వీన్, కో ఆర్డినేటర్‌లు జగదీష్, ప్రీతి, అర్పిత, వర్షిత తదితరులు పాల్గొన్నారు.

## సినీ ప్రతిభావంతులను విస్మరించరాదు

**ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసు రావు**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : గత కాలం ప్రతిభావంతులను విస్మరించరాదని ప్రముఖ సినీ సంగీత దర్శకులు సాలూరి వాసు రావు అన్నారు. నేటి తరం వారితో పాటు నాటి వారిని గుర్తించుకొని ముందుకు సాగడం ఉత్తమ సంస్కారమని పేర్కొన్నారు . మై హెూమ్ అవతార్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కల్చరల్ వింగ్) ఆధ్వర్యంలో ఇటీవల ఉత్తమ గీత రచయితగా జాతీయ అవార్డు అందుకున్న కాసర్ల శ్యామ్, సినీ నటుడు హేమ సుందర్ కు సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సాలూరి వాసు రావు మాట్లాడుతూ.. హేమ సుందర్, శ్యామ్ లను మై హెూమ్ అవతార్ వారు సత్కరించడం అభినందనీయమన్నారు. నిర్వాహకుడు రాధాకృష్ణ సహృదయం కలవారు కాబట్టి హెూం వారు అందరూ ఆయనకు సహకారం అందిస్తున్నారని కీర్తించారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ.. వరంగల్ నుంచి తెలంగాణ జానపద శైలిని పట్టుకుని తెలుగు చలన చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన తనకు బలగం సినిమా లోని ఊరు పల్లెటూరు పాటకు జాతీయ పురస్కారం రావడం తెలంగాణ జానపదానికి దక్కిన గౌరవమన్నారు . శ్రీశ్రీ వేటూరి, సుధాల అశోక్ తేజ, చంద్రబోస్ తరువాత ఐదవ తెలుగు వాడిగా జాతీయ పురస్కారం తన పాటకు వచ్చిందని చెప్పారు. నటుడు హేమ సుందర్ మాట్లాడుతూ.. గత కాలంలో ప్రముఖ నటులు తొలి రోజుల్లో నటన పరిణితి లేదని నేడు నటులు రెండు, మూడు సినిమాలకు ప్రతిభావంత నటన చూపుతున్నారని తెలిపారు . సభకు గాంధీ వ్యాఖ్యానంలో గాయని, గాయకులు గణేష్, సూర్య, శివ, రంజని మధురమైన పాటలు ఆలపించి అలరించారు. రాధాకృష్ణ జమలాపురం కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.

# బీసీ రేజర్వేషన్లను రాజకీయ క్రీడగా మార్చారు

**- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీ రేజర్వేషన్లను రాజకీయ క్రీడగా మార్చారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. 42% బీసీ రేజర్వేషన్ల అమలు , జీఓ 9 పై రాష్ట్ర హై కోర్ట్ స్టే విధించడంపై అయన విచారం వ్యక్తం చేసారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ, గత 78 ఏళ్లుగా దేశంలోని ఓబీసీ లను ప్రభుత్వాలు మోసం చేస్తూనే వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రేజర్వేషన్ల అమలు చేయడానికి రాష్ట్ర అసెంబ్లీ పంపిన ఆర్డినెన్సు ను గవర్నర్ ఎందుకు ఆమోదించడంలేదని, రాష్ట్ర బీజేపీ నేతల ఒత్తిడితోనే గవర్నర్ ఆమోదించడంలేదని స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఇందుకు ఉదాహరణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు రాష్ట్ర హై కోర్ట్ స్టే విధిస్తే సుప్రీం కోర్ట్ కు వెళ్ళమని ప్రభుత్వానికి ఉచిత సలహా ఇవ్వడం అని, బిఆర్ఎస్, బీజేపీ లు హై కోర్ట్ కేసులో ఇంప్లీడ్ కాలేదని, వారు బీసీ లు రాజకీయంగా ఎదుగుతే సహించలేరని అన్నారు. బీసీ రేజర్వేషన్ల బంతి బీజేపీ చేతుల్లోనే ఉందని వారు ఆర్డినెన్సు ను గవర్నర్ చే ఆమోదించే సత్తా ఉందని, అలాగే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 9 షెడ్యూల్ లో రేజర్వేషన్ల పెంపును చేర్పించవచ్చునని, కానీ రాష్ట్ర బీజేపీ నేతలు ఆలా చేయరని, వారి డిఎన్ఏ బలహీన వర్గాలకు వ్యతరేకమని, అప్పుడు మండల్ కమిషన్ ను ఇప్పుడు బీసీ లకు 42% రిజర్వేషన్ లను అడ్డుకుంటున్నారని అయన ఆరోపించారు. బీసీ లకు 42% రిజర్వేషన్ల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి రాష్ట్రపతి, ప్రధాని పై ఒత్తిడి తీసుకరావాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా అన్ని రాజకీయ పార్టీల నేతలు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించాలని చెప్పారు. బీసీ లకు 42% రిజర్వేషన్ల అమలు ఐయ్యేవరకు ఆప్ పోరాటం కొనసాగిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, అబ్దుల్ ముఖ్తఅధిర్, ఎండి. మజీద్, దర్శనం రమేష్, మౌనిక తదితరులు పాల్గొని ప్లకార్డులను ప్రదర్శించారు.

## ఫతేనగర్ శివాలయంలో దత్తాత్రేయ హెూమం...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్లోనీ శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హెూమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు... వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని
వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. పి. రాములు సాగర్,
గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్
అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్), కోశాధికారి, కె. లక్ష్మణ్,. జి.సంజీవరెడ్డి, కె. పి. రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి. యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్. కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ నది ఘాట్ శుభ్రం చేసిన జీవనది టీం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పర్యావరణంలో బాగంగా విజయవాడ కృష్ణనది పద్మవతి ఘాట్ శుభ్రం చేసి భక్తులకు, యాత్రికులకు అవ గాహనా కల్పించి నదులలో స్నానం చేసెటప్పుడు సబ్బులు, శాంపూలు పెట్ట వద్దని నదులలో జీవరాశు లకు ముప్పు వాటిల్లు తుంది. పర్యవరాణానికి హని కలు గుతుంది నదులలో ప్లాస్టిక్ వేయ్యవద్దని ప్లాస్టిక్ రహిత బ్యాగ్లు పంచిన జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు,తెలంగాణ ఉఫాధ్యక్షులు స్వరూప రాణి, బాగ్య లక్ష్మి, సరిత, సభ్యులు సునీత, సుజాత పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో కె.వి. గిరిజకు పీహెచ్డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కె.వి. గిరిజ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఫోటోల్యూమినిసెన్స్ అధ్యయనాలు, జీవసంబంధ కార్యకలాపాల కోసం అరుదైన భూమి డోప్డ్ నానోఫాస్పర్ పదార్థాల హైడ్రోథర్మల్ సంశ్లేషణ, లక్షణంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ. నాగేంద్ర కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ప్రకాశించే నానోమెటీరియల్స్ రంగానికి గణనీయంగా తోడ్పడుతుందని, వాటి ఆప్టికల్, బయోమెడికల్, చికిత్సా పద్ధతులను కూడా ప్రముఖంగా ప్రస్తావించినట్టు తెలిపారు. హైడ్రోథర్మల్, సాల్వోథర్మల్ సంశ్లేషణ పద్ధతులను ఉపయోగించి, డాక్టర్ గిరిజ %$Ho^{3}$?, $Nd^{3}$?, $Yb^{3}$?, and $Ce^{3}$? doped GdPO4, LaPO4, and GdVO4% వంటి పదార్థాలను అన్వేషించినట్టు ఆయన పేర్కొన్నారు. వాటి స్ఫటిక నిర్మాణం, కాంతి ప్రవర్తన, క్యాన్సర్ నిరోధక, బాక్టీరియా నిరోధక, శిలీంధ్ర నిరోధక కార్యకలాపాలతో సహా జీవ లక్షణాలను అంచనా వేసినట్టు తెలిపారు. ఆమె పరిశోధనలు స్టెఫిలో కాకస్, ఈ.కోలి, కాండిడా వంటి సాధారణ వ్యాది కారకాలకు వ్యతిరేకంగా బలమైన కాంతి పనితీరును, గుర్తించదగిన నిరోధక ప్రభావాలను వెల్లడించాయన్నారు. బయో-ఇమేజింగ్, వైద్యంలో వినియోగానికి పదార్థాల సామర్థ్యాన్ని నొక్కి చెబుతోందని తెలియజేశారు.ఆమె పరిశోధనా పత్రాలను స్కోపస్-ఇండెక్స్డ్ జర్నల్స్ లో ప్రచురించడం, ఆమె పనితీరుతో పాటు గీతం యొక్క వినూత్న, ప్రభావవంతమైన శాస్త్రీయ పరిశోధనకు నిబద్ధతగా నిలుస్తోందన్నారు.డాక్టర్ గిరిజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకు లపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్నివల్స్‌కు శ్రేయాస్ మీడియా శ్రీకారం




- ప్రతి నగరమూ వేదిక అయ్యేందుకు ఆస్కారం ఉంది
- విజయవాడ ఉత్సవ్ సక్సెస్ కావడమే ఇందుకు నిదర్శనం
- గిన్నిస్ రికార్డు ద్వారా ప్రపంచానికి మా సత్తా చాటాం
- విదేశీ కళాకారులతో ఏపీలో ఏడాది పొడవునా వేడుకలు
- శ్రేయాస్ మీడియా ఫౌండర్ గంద్ర శ్రీనివాస్ రావు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విజయవాడ ఉత్సవ్.. గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కడమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద ఫెస్టివల్ కార్నివల్‌గా అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షించింది. లక్షలాది మందిని ఒకే వేదికపైకి తెచ్చిన ఈ అపురూప వేడుక ద్వారా శ్రేయాస్ మీడియా తన సత్తా చాటింది. మూవీ ప్రమోషన్స్, ఈవెంట్స్ కంపెనీగా 3,000లకుపైగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి భారత్‌తోపాటు యూఎస్ఏ, కెనడా, యూఏఈకి విస్తరించిన ఈ సంస్థ.. కార్నివల్స్ ద్వారా బిహు, ఓనం, గణేష్ చతుర్థి, పొంగల్, లోహ్రి, దుర్గా పూజ, సంక్రాంతి లాంటి ప్రాంతీయ పండగలకు కొత్త శోభ తేవాలని నిర్ణయించింది.

ఏడాదంతా వేడుకలు..విదేశీ కళాకారులతో ఏపీలోని అరకు, గండికోట వంటి ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించాలని శ్రేయాస్ మీడియా నిర్ణయించింది. వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు ఈ సంక్రాంతికి రైతు ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరపనుంది. విజయవాడ ఉత్సవ్ స్థాయిలో వైజాగ్, తిరుపతిలో న్యూ ఇయర్, సంక్రాంతి, విజయవాడలో న్యూ ఇయర్, సంక్రాంతి, దీపావళి వేడుకలు జరుపనుంది. ఏడాదంతా 30 భారీ కాన్సర్ట్స్ చేయనుంది. అరకు కాఫీ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించనుంది.

స్థానిక ఎకానమీ వృద్ధి.. పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ ద్వారా ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ క్రియేట్ చేశామని శ్రేయాస్ మీడియా ఫౌండర్ గంద్ర శ్రీనివాస్ రావు తెలిపారు. 'భారత్ అంటేనే ఒక ఉత్సవం. విభిన్న సంస్కృతుల సమ్మేళనం. వివిధ రాష్ట్రాల్లో విజయవాడ ఉత్సవ్ వంటి కార్నివల్స్ నిర్వహించడం ద్వారా పండగలు చిరస్మరణీయం చేయవచ్చు. దేశ, విదేశాల్లో ఉన్నవారిని ఒకే వేదికపైకి తీసుకురావొచ్చు. జనంలో మన దేశం, మన రాష్ట్రం, మన పండగ అన్న భావనను నింపొచ్చు. అంతేకాదు కార్నివల్‌ను తిలకించేందుకు లక్షలాది మంది రాకతో స్థానిక ఎకానమీ వృద్ధి చెందుతుంది. వేలాది బ్రాండ్స్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వాలకూ ఆదాయం సమకూరుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది' అని చెప్పారు.

గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించడం ద్వారా విజయవాడ ఉత్సవ్ ప్రపంచ పర్యాటక పటంలో నిలిచిందని, అమరావతి కీర్తి కిరీటంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కితాబిచ్చారని ఆయన గుర్తు చేశారు.

అన్నీ రికార్డులే.. సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ, ఆంధ్రప్రదేశ్ టూరిజంతో కలిసి విజయవాడ ఉత్సవ్‌కు శ్రేయాస్ మీడియా శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 22న ప్రారంభమై 11 రోజులపాటు సాగిన విజయవాడ ఉత్సవ్ 284 ఈవెంట్స్‌తో ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేసింది. విజయవాడ వీధుల్లో 3,000 మంది కళాకారులతో రంగుల మయం చేసి లక్షలాది మంది వీక్షకులకు కనువిందు చేసింది. ప్రపంచంలో తొలిసారిగా 11 రోజులపాటు 11 కాన్సర్ట్స్, 11 డ్రోన్ షోస్ నిర్వహించి దసరా పండగకు మరింత శోభను తెచ్చింది. నాలుగు రోజులపాటు క్రాకర్స్ షో ద్వారా ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కరించింది. తెలుగువారికే కాదు ఇతర రాష్ట్రాలకు చెందినవారినీ ఈ ఉత్సవ్ ఆకట్టుకుందని శ్రీనివాస్ తెలిపారు. కార్నివాల్ విజయవంతం చేయడంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అహర్నిశలు శ్రమించారని చెప్పారు. అలాగే సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు.

రూ.1,000 కోట్ల వ్యాపారం..సాధారణంగా దసరా సందర్భంగా విజయవాడకు 15 లక్షల మంది వస్తారు. ఈసారి విజయవాడ ఉత్సవ్ ద్వారా బ్రాండ్ క్రియేట్ అయిందని శ్రీనివాస్ తెలిపారు. 'దాదాపు 50 లక్షల మంది విజయవాడకు వచ్చారు. స్థానికంగా రూ.1,000 కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా. విజయవాడ ఉత్సవ్‌లో 15 లక్షల మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి లభించింది. విజయవాడ ఎక్స్‌పోలో 600 స్టాల్స్ ఏర్పాటయ్యాయి. వచ్చే అయిదేళ్లలో విజయవాడ ఉత్సవ్ ద్వారా రూ.5,000 కోట్ల వ్యాపారం లక్ష్యంగా చేసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే దేశంలో అన్ని నగరాల్లో ఇటువంటి కార్నివల్స్ నిర్వహించేందుకు శ్రేయాస్ మీడియా సిద్ధం. బ్రాండ్స్ సైతం మద్దతు తెలిపేందుకు ముందుకు వస్తున్నాయి. మహా కుంభ మేళా ప్రకటనల హక్కులు దక్కించుకుని వేలాది బ్రాండ్స్‌ను కోట్లాది మందికి చేరువ చేశాం' అని వివరించారు.

## 14న రాష్ట్ర బంద్‌కు బీసీ సంఘాల పిలుపు

**సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి - బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్**




సోమాజిగూడ/మేజర్ న్యూస్:హైకోర్టులో బీసీ రిజర్వేషన్లు వీగిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈనెల 14న రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ, "బీసీల ఆశలు, హక్కులను సీఎం రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. గవర్నర్ వద్ద బీసీ బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కావాలనే కుట్రపూరితంగా మరోసారి బిల్లును తీసుకువచ్చి, అది కోర్టులో వీగిపోయేలా చేశారు" అని ఆరోపించారు. రెడ్డి జాగృతి నాయకుడు మాధవరెడ్డి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, బీసీలకు శాశ్వత రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు."రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేసినందుకు తాము దీన్ని బీసీ సమాజంగా తీవ్రంగా ఎదుర్కొంటాం. బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో రాజకీయంగా సమాధి చేస్తాం" అని రాజారామ్ యాదవ్ హెచ్చరించారు. సమావేశం లో పలు పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ సంఘాల బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలకు న్యాయం జరగకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జీవోలు, కోర్టుల ద్వారా ఇంతవరకు బీసీల రిజర్వేషన్ల పెంపు జరగలేదని గుర్తు చేశారు. రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ తొమ్మిదిలో రిజర్వేషన్లు పెట్టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిన్నటి హైకోర్టు తీర్పు న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని ఆరోపించారు. హైకోర్టు తీర్పుపై తమకు అభ్యంతరాలు ఉన్నట్లుగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద వైఖరి వీడి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కోర్టులు ,ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై బీసీలను మోసగిస్తున్నట్లుగా ఆరోపించారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఆందోళనకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు సంతోష్ కుమార్ గౌడ్, నాగుల శ్రీనివాస్, మామిడాల బాలకృష్ణ, బోయ గోపి, రామ్మోహన్ గౌడ్, నాగేశ్వరరావు, మట్ట జయంతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ సమాజ్ మెల్ మిలాప్ లో పలువురికి సత్కారం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అగ్రసేన్ జయంతి విజయవంతమైన సందర్భంగా శుక్రవారం మెల్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా సమాజ పరామర్శదాత , సభ్యత్వ విస్తరణ కమిటీ అధ్యక్షులు బద్రీవిశాల్ బన్సల్ ఒక మెల్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, కార్యదర్శి వికాస్ కేసాన్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సీమా జైన్, పరామర్శదాతలు బద్రీవిశాల్ బన్సల్ హరీశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవం సందర్భంగా విశిష్ట సేవలందించిన వారికి శాలువా కప్పి సత్కరించారు. ప్రధాన గాయకుడు మనోజ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెరియోకి సిస్టమ్‌పై ప్రశాంత్ అగ్రవాల్ (అత్తాపూర్ సెంట్రల్ బ్రాంచ్), డా. దిలీప్ పంసారి (దోమలగూడ బ్రాంచ్), సునీల్ అగ్రవాల్ (బంజారా హిల్స్ బ్రాంచ్), నవల్ కిషోర్ అగ్రవాల్ (బంజారా హిల్స్ బ్రాంచ్) పూజా గుప్తా (అశోక్ నగర్ బ్రాంచ్) తమ మధుర గానాలతో అందరిని అలరించారు. హాజరైన అగర్వాల్ సమాజ్ బంధువులు, మహిళలు అగ్రసేన్ జయంతి సందర్భంగా తమ అనుభవాలు , అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు హాజరైన ప్రతి ఒక్కరూ బద్రీవిశాల్ బన్సల్ ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## గడ్డమీద అక్షిత ముదిరాజ్ కు ప్రథమ బహుమతి ప్రధానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్, పారిశ్రామికవేత్త రతన్ టాటా మొదటి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళ కళాశాలలో ఏర్పాటుచేసిన సదస్సులో పాతబస్తీ ఉప్పు గూడా లలితబాగ్ , న్యూ మాస్టర్ మైండ్ కళాశాల విద్యార్థిని కుమారి గడ్డమీద అక్షిత ముదిరాజ్ కు కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఆంగ్ల భాషలో ప్రథమ బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ. పాట్రిక్, సెంటెన్స్ కళాశాల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ విజయ రాణి అక్షిత ముదిరాజ్ కు శాలువా,మెమెంటో, పూలమాల, ప్రశంసాపత్రంతో సన్మానించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మహమ్మద్ షరీఫ్, జి వేణుగోపాల్ తో పాటు న్యూ మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, శ్యామల తదితరులు అక్షితకు శుభాకాంక్షలు తెలిపారు.

## సునీత గెలుపు తథ్యం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాగంటి సునీతా .గోపీనాథ్ గెలుపు తథ్యమని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ (తెలంగాణ రాష్ట్రం) తొలి చైర్మన్ కే.ప్రసన్నా రామ్మూర్తి పేర్కొన్నారు. జూబ్లీ హిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు ఆమె మద్దతు పలికారు. సునీత గెలుపు కోసం ప్రచారంలో తాను ఉంటున్నానని ప్రసన్న తెలిపారు.

## ఆర్‌సీఎం రూపాంతరణ యాత్రకు విశేష స్పందన




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత దేశంలో ప్రముఖ డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీ ఆర్‌సీఎం తన 25వ వార్షికోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌కు వచ్చిన ఆర్‌సీఎం రూపాంతరణ యాత్రకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆర్‌సీఎం మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛాబ్రా మాట్లాడుతూ ఈ యాత్ర కొత్త జీవనోపాధి అవకాశాలు, స్వయం సమృద్ధి దిశగా మార్గం చూపుతుందన్నారు. ఈ యాత్రలో మహిళలు, యువ నాయకులు, సమాజంలో మార్పు తెచ్చిన వ్యక్తుల జీవిత గాథలను ప్రదర్శించామన్నారు. దేశవ్యాప్తంగా 100 రోజులు, 17,000 కిలోమీటర్ల ప్రయాణంలో 75 నగరాలను కవర్ చేస్తూ 25 ఈవెంట్లు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆర్సీఎం మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో రూపాంతరణ యాత్ర వేడుక ఒక మైలురాయి అన్నారు. ఈ 17,000 కిలోమీటర్ల ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తూ, ప్రతి మహిళకు గౌరవం, బలం, ఆత్మవిశ్వాసంతో జీవించడానికి అవకాశం కల్పించడంలో కట్టుబడి ఉన్నామన్నారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా కొత్త భారత నిర్మాణంలో భాగస్వాములు కావచ్చన్నారు. ఈ సందర్భంగా ఆర్సీఎం సీఈఓ సీఈఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ రూపాంతరణ యాత్రకు హైదరాబాద్‌లో వచ్చిన స్పందన, ప్యాషన్ చూస్తే గర్వంగా ఉందన్నారు. ఈ యాత్ర దేశంలోని కోట్లాది మందిని శక్తివంతం చేస్తూ, రాబోయే తరాలకు స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం మార్గం సిద్ధం చేస్తుందని తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక జూబ్లీహిల్స్

## వెంకటగిరిలో ప్రచారంలో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, వారి కుమార్తె మాగంటి అక్షర శుక్రవారం యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరిలో ఉన్న మహమ్మదీయ మజీద్ వద్ద నమాజ్ అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలకరించారు.
ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాగంటి గోపీనాథ్ తో తమకున్న సంబంధాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకొని బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా మీ వెంటే మేముంటామన్నారు. అనంతరం మసీదు పరిసర ప్రాంతాల్లోని వ్యాపారస్తులను ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవా రెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, శుభప్రద్ పటేల్, సతీష్ రెడ్డి, టిహెచ్ రమేష్, మాజీ హెూంమంత్రి మహమూద్ అలీ కుమారుడు అజాం అలీ, కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్టానం 100% గెలిచే అభ్యర్థికి జూబ్లీహిల్స్ టికెట్ ఇచ్చింది

## -ప్రజల మధ్య ఉంటూ సేవ చేసే నాయకులే పార్టీకి శక్తినిస్తారు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ పొందిన అనంతరం, కాంగ్రెస్ యువ నాయకుడు వల్లాల నవీన్ యాదవ్ శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏఐసీసీ సెక్రటరీ వి. హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ %శ్రీ% హనుమంతరావు ని సత్కరించి, పూల మొక్కను అందజేశారు. పార్టీ అభ్యర్థిగా ఎంపికైన తర్వాత, సీనియర్ నాయకులను కలవడం ద్వారా ఆయన పార్టీ ఆత్మీయతను, సాంస్కృతిక విలువలను నవీన్ యాదవ్ కొనసాగిస్తున్నారు. హనుమంతరావు నవీన్ యాదవ్‌ను అభినందిస్తూ ప్రజల మధ్య ఉంటూ సేవ చేసే నాయకులే పార్టీకి శక్తినిస్తారని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కోట్లు ఖర్చు చేసినా నవీన్ యాదవ్‌ను ఓడించలేవన్నారు. కాంగ్రెస్ అధిష్టానం 100% గెలిచే అభ్యర్థికి టికెట్ ఇచ్చిందని, నవీన్ యాదవ్ మంచి కుర్రోడని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకుల సూచనలు తీసుకుంటూ, ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగి కాంగ్రెస్ విజయాన్ని సాధించడం నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# నవంబర్ 25 నుంచి హైటెక్స్ లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్

## - ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ...వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను "వన్ నేషన్ వన్ ఎక్స్పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 25న నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇందులో 1,500కి పైగా ప్రతినిధులు, 7కి పైగా అంతర్జాతీయ నిపుణులు సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది అని అన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10% వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 50,000కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు.

# పెగా ఏజెంటిక్ ప్లాట్‌ఫార్మ్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: పెగా పరిశ్రమలో మొదటిసారి కృత్రిమ మేధ ఏజెంట్లతో ఎంటర్‌ప్రైజ్ పని తీరును ఆధునీకరించే లక్ష్యంతో పెగా ఇన్ఫినిటీ 25 విడుదల చేసింది. ఈ పెగా ఏజెంటిక్ ప్లాట్‌ఫార్మ్ పాత సిస్టమ్స్‌ను ఆధునీకరించడంలోనూ వర్క్‌ఫ్లోను సులభతరం చేయడంలోనూ సహాయపడుతుంది. ఇది పరిశ్రమలో మొదటిసారిగా ఏజెంటిక్ ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్లాట్‌ఫార్మ్‌గా నిలుస్తోంది. అంచనాలకు అనుగుణంగా పని చేసే కృత్రిమ మేధ ఏజెంట్లను విస్తృత స్థాయిలో అందించగలదు. ఈ కొత్త ఫీచర్లు సిస్టమ్స్‌ను ఆధునీకరించేందుకు, కృత్రిమ మేధ ఏజెంట్లతో ఆటోమేషన్ సాధించేందుకు, ఉత్పాదకతను పెంచేందుకు సహకరిస్తాయి. పాత లెగసీ సిస్టమ్స్‌ను ఆధునీకరించేందుకు కృత్రిమ మేధను వినియోగిస్తున్న సంస్థలు ప్రస్తుతం సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఎంఐటీ అధ్యయనం ప్రకారం.. ఆయా సంస్థలలో 95 శాతం ఏఐ కార్యక్రమాలు విఫలమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పెగా ఇన్ఫినిటీ 25 విభిన్న దృక్పథాన్ని అవలంబించింది. ఏఐ సృజనాత్మక శక్తిని ఉపయోగించుకుంటూ.. ఎంటర్‌ప్రైజ్ స్థాయి విశ్వసనీయతకు తగిన అమలు విధానాలు అందిస్తోంది.
పెగా ఇన్ఫినిటీ ప్రత్యేక ఆర్కిటెక్చర్‌పై ఆధారపడి ఉంటుంది. సరైన సమయంలో సరైన ఏఐని ఉపయోగించే సాంకేతికతను అందిస్తుంది వర్క్‌ఫ్లో డిజైన్ దశలో సృజనాత్మక ఆలోచనలకు ప్రేరణ ఇచ్చే 'డిజైన్ టైమ్‌లో రీజనింగ్ ఏఐ', వర్క్‌ఫ్లో అమలులో విశ్వసనీయత, అంచనా వేయగల పని తీరు, 'రన్‌టైమ్‌లో అధునాతన ఏఐ ఇది. ఈ విధానం ద్వారా సంస్థలు తమ నమ్మకాన్ని కోల్పోకుండా ఏజెంట్ల శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోగలవు. విస్తృత దృక్పథంతో పెగా ఏజెంటిక్ ప్రాసెస్ ఫాబ్రిక్ అనే కొత్త సాంకేతికత ఉంది. ఇది పెగా వరల్డ్ 2025లో ప్రకటించబడింది. ఇది వివిధ మూలాల నుంచి సృష్టించిన ఏఐ ఏజెంట్లు, సిస్టమ్‌లను ఒకే ఫ్రేమ్‌వర్క్‌లో సమన్వయం చేస్తుంది. దీంతో సంస్థలు ఒకే కాన్వర్సేషనల్ ఇంటర్‌ఫేస్ ద్వారా తమ ఏజెంట్లను ఏకీకృతంగా నియంత్రించగలవు. తద్వారా వ్యాపార వ్యవస్థ అంతటా అభ్యర్థనలను తెలివిగా మార్గనిర్దేశం చేస్తాయి. అర్థవంతమైన ఫలితాలను సాధించవచ్చు.పెగా ఇన్ఫినిటీ 25లో సంస్థలు వేగంగా, సమర్థవంతంగా మార్పు సాధించేందుకు అనేక నవీకరణలు ఉన్నాయి.

# మొబైల్ ఐసీటీసీ !!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : హెచ్ఐవీ-ఎయిడ్స్,సిఫ్లిస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను 'మొబైల్ ఐసీటీసీ(ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్) 'ద్వారా నిర్వహిస్తున్నారు.అఫ్జల్‌గంజ్ డీఏపీసీయూ కు అనుబంధంగా ఈ మొబైల్ సెంటర్ నిర్వహిస్తున్నారు. బాగ్ లింగంపల్లి ఎస్వీకే , కాచిగూడ రైల్వేస్టేషన్,ఎన్టీఆర్ స్టేడియం వద్ద రోజూ ఈ మొబైల్ సేవలు అందిస్తుంది. ఇందిరాపార్కు, ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన మొబైల్ ఐసీటీసీ (వ్యాన్ )వద్ద జీహెచ్ఎంసీ కార్మికులతో పాటు సుమారు 100మందికి ఈ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో -పి.రాఘవేందర్(కౌన్సిలర్), బి.కుమార్(ల్యాబ్ టెక్నీషియన్),ఎం.అపర్ణ(స్టాఫ్ నర్స్),కే.రంగారెడ్డి(కౌన్సిలర్, డేర్ -ఐడీయూఎన్జీవో)-పాల్గొన్నారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారికి గాంధీ లేదా ఉస్మానియా హాస్పటల్లో చికిత్స చేయిస్తామన్నారు.ముజీబ్ ఆలం పాల్గొన్నారు. హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన పెంచేందుకు , హెచ్ఐవీ రహిత తెలంగాణను నిర్మించేందుకు ఈ మొబైల్ టెస్ట్ సెంటర్ పనిచేస్తుందని పి.రాఘవేందర్(కౌన్సిలర్) పేర్కొన్నారు.తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవీ ఎవరికైనా సోకవచ్చునని, 'తమ హెచ్ఐవీ స్థితి తెలియదు,సకాలంలో హెచ్ఐవీ పరీక్ష చేసుకుని ఉన్నది లేనిది తెలుసుకుంటే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించవచ్చునని'-ఎం.అపర్ణ(స్టాఫ్ నర్స్) పేర్కొన్నారు.

# సురక్షిత ప్రయాణం కల్పించడమే మా లక్ష్యం

**ఫ్రెష్ బస్ ఫౌండర్, సీఈఓ సుధాకర్ చిర్రా**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ప్రయాణికులకు సౌకర్యవంతమైన సురక్షిత ప్రయాణం కల్పించడమే ఫ్రెష్ బస్ సంస్థ లక్ష్యమని ఫ్రెష్ బస్ ఫౌండర్, సీఈఓ సుధాకర్ చిర్రా అన్నారు. ఈ మేరకు ఆయన బషీర్ బాగ్ లో మీడియాతో మాట్లాడుతూ దేశంలో అగ్రగామి ఆల్ ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్ అయిన ఫ్రెష్ బస్ 'బెంగళూరు-చెన్నై' కారిడార్‌లోకి స్లీపర్, సీటర్ బస్సులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ నెట్‌వర్క్ విస్తరణతో పాటు బస్సు ప్రయాణంలో దేశంలోనే మొట్ట మొదటి సరిగా మనీ-బ్యాక్ గ్యారంటీ 'ది ఫ్రెష్ ప్రామిస్' అనే కార్యక్రమాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వలన, ప్రభావితమైన ప్రయాణికులకు వెంటనే సమాచారం అందుతుందన్నారు. వారికి చెల్లించాల్సిన పరిహారం 24 గంటలలోపు వారి ఖాతాలో నేరుగా జమ అవుతుందని తెలిపారు.

# ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు రాహుల్ ద్రవిడ్ బ్రాండ్ అంబాసిడర్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ వంటనూనె బ్రాండ్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌ను ప్రకటించింది. క్రమశిక్షణ, విశ్వసనీయత, స్థిరత్వం వంటి విలువలను ప్రతిబింబించే 'మిస్టర్ డిపెండబుల్' ద్రవిడ్, ఫ్రీడమ్ బ్రాండ్ విలువలకు సరిగ్గా సరిపోతారని కంపెనీ తెలిపింది. ద్రవిడ్ టెలివిజన్, డిజిటల్ మరియు సోషల్ మీడియా ప్రచారాల ద్వారా ప్రజలను ఆరోగ్యకరమైన వంట పద్ధతుల వైపు ప్రేరేపించనున్నారు. "ఫ్రీడమ్ ఆయిల్ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తుంది. రుచి, పోషణ రెండింటినీ సమతుల్యంగా ఉంచే ఈ బ్రాండ్‌తో భాగస్వామ్యం చేయడం గర్వంగా ఉంది," అని రాహుల్ ద్రవిడ్ తెలిపారు. జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ద్రవిడ్ విలువలు మా బ్రాండ్ సిద్ధాంతానికి సరిగ్గా సరిపోతాయి. కుటుంబాలు బుద్ధిపూర్వక వంటను అలవర్చుకోవడంలో ఆయన ప్రేరణగా నిలుస్తారు," అన్నారు.మార్కెటింగ్ హెడ్ చేతన్ పింపాల్‌ఖుటే మాట్లాడుతూ, "ద్రవిడ్ జీవనశైలి, సమతుల్య దృష్టి 'ఆరోగ్యంగా తినండి, ఆరోగ్యంగా జీవించండి' అనే మా సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. ఆయనతో భాగస్వామ్యం దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రోత్సహిస్తుంది," అన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సూచించారు. శుక్రవారం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలో అరుణ్ అనే నిరుద్యోగ యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న "తెలంగాణ బెల్లం చాయ్" దుకాణాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు అరు ణ్‌ను, ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నేత వెంకన్న, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు మండలి చిన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ప్రాధాన్య ఎస్యూవీగా మారిన టాటా పంచ్




సికింద్రాబాద్, మేజర్ న్యూస్: టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది. అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, సిఎన్జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో కాంప్రమైజ్ ఎస్యువి ఫీచర్లు మరియు క్లాస్ లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69 శాతం మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు తెలంగాణలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మొత్తం అమ్మకాలలో పంచ్ 21 శాతం వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా సికింద్రాబాద్, ఈ ఎస్ యు వి అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ మరియు యూత్‌ఫుల్ డిజైన్, టెక్-ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత స్టార్ ఈవీ వెర్షన్ కోసం 5 స్టార్ పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి, ఇంకా ఇటీవలి జిఎస్టి సంస్కరణల ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, టి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33 శాతం వాటాను కలిగి ఉండడం ద్వారా, దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.

# ప్రలోభాల కట్టడికి కలసికట్టుగా పనిచేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సమీక్ష - అనుమానిత లావాదేవీలపై నిఘా పెట్టాలి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఉప ఎన్నికలో ప్రలోభాల కట్టడికి కలసికట్టుగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటెలిజెన్స్ మరియు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ (%ణ×జువీజ%) సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.

సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, నగదు, మద్యం, నిషేధిత పదార్థాలు, ఉచిత బహుమతులు వంటి అక్రమ ప్రలోభాలను కట్టడి చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఎక్స్పెండిచర్ సెన్సిటివ్ ప్యాకెట్ లు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు. టోకెన్, కూపన్ ద్వారా గిఫ్ట్ లు , లిక్కర్ పంపిణీ కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. తపాలా శాఖ ద్వారా కూడా గిఫ్ట్ లు ఓటర్లకు పంపిణీఅవకాశం ఉన్నందున నిఘా పెట్టాలన్నారు.

24 గంటల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ ,వీడియో సర్వైలెన్స్ బృందాలు యాక్టివ్‌గా ఉండాలని ఆదేశించారు. అలాగే అనుమానిత లావాదేవీలు, విలువైన వస్తువుల కదలికపై నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు వ్యయ నియంత్రణ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీపీ అపూర్వ రావు, ఇఈఎం నోడల్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, ఎం సి సి నోడల్ అధికారి నరసింహ రెడ్డి, రాజ్ కుమార్ (అసిస్టెంట్ కమిషనర్, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్), పంచాక్షరి (డి.ఇ.పి.ఓ, నోడల్ అధికారి ఫర్ స్టేట్ ఎక్సైజ్), క్రిష్ణ చైతన్య (మేనేజర్, ఆర్.బి.ఐ, హైదరాబాద్), అశీష్ చక్రవర్తి (డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ ఫర్ ఎన్.సి.బి, ప్రదీప్ సింగ్ (ఏ.ఎల్.డి.వై మేనేజర్, తెలంగాణ), ఆర్. ఏడుకొండలు (డిప్యూటీ కమిషనర్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్), పురుషోత్తం రెడ్డి (ఆర్.టి.ఓ), సంతోష్ కుమార్ మహంతి (ఏ.డి పోస్టల్ డిపార్ట్ మెంట్) తదితరులు పాల్గొన్నారు.

## 38 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు నిర్మాణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ సాయి నగర్ కాలనీలో కాలనీవాసుల కోరిక మేరకు 38 లక్షల నిధులతో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టారు. శుక్రవారం కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అధికారులతో కలిసి కాలనీని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రోడ్ పనులు పూర్తయిన తర్వాత కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని అన్నారు. కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలు రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్ (అతిక్రమణ) చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి కాలనీ సభ్యుడు కూడా రోడ్ల సంరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రహదారులపై చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేయకుండా శుభ్రతను కాపాడుతూ కాలనీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కిరణ్, మాధవ్ రావు, కోడి రాజశేఖర్, కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్ గూడ చెరువును సందర్శించిన హెచ్ఎండిఏ అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పరిధిలోని సఫిల్ గూడ చెరువును శు క్రవారం హెచ్ఎండిఏ డిఈ రామారావు, ఏ.ఈ శివా రెడ్డి తో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ సందర్శిం చారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ డి.ఈ రామారావు మాట్లాడుతూ ఈ చెరువు వద్ద మురుగునీటి విషదీకరణ కోసం ప్రణాళిక రూపొందించడానికి సర్వే చేపట్టడం జరిగింద న్నారు. త్వరలోనే మురుగునీటి విశదీకరణ కు డి.పి.ఆర్ సిద్ధం చేసి పంపిస్తామని తెలి పారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న ఇంజ నీరింగ్ పనులను నవంబర్ 10వ తేది లోపల పూర్తి చేస్తామని ఆయన మల్కాజిగిరి కార్పొ రేటర్ శ్రవణ్ కు చెప్పారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ నెల రోజుల లోపల పెండింగ్ పనులు పూర్తి చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చ రించారు. మురుగు నీటి విశదీకరణకు కావ లసిన సహాయాన్ని అందించాలని వాటర్ బోర్డ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ కు, జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ కి సూచించారు. రాంకీ సంస్థతో సమన్వయ లోపం వల్ల గుర్రపుడెక్క తీసివేత ఆలస్యం అవుతుందని, ఈ పనులలో వేగం పెంచాలని కార్పొరేటర్ శ్రవణ్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మ ణ్ ని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమేశ్, నాగార్జున, స్థానికులు నరేందర్ యాద వ్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బృందాలు అప్రమత్తంగా ఉండాలి

**- జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ముగిసే వరకూ ఎన్నికల బృందాలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ చెప్పారు. గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్ , ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వివిటి, ఎం సిసి, టీం లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిక్కచ్చిగా విధులు నిర్వర్తించాలని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో హేమంత్ కేశవ్ పాటిల్, ఎం సి సి నోడల్ అధికారి నరసింహ రెడ్డి, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ సునంద తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాగృతిలో చేరికలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం బీపీ నాయకుడు రామకోటి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయానికి 350 మందికి పైగా కార్యకర్తలతో వెళ్లి అధ్యక్షురాలు కవిత సమక్షంలో జాగృతి కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ది రాప్టర్స్' జట్టుకు కో-ఓనర్‌గా తరుణ్ భాస్కర్ దాస్యం




అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ ఫిల్మ్‌మేకర్, నటుడు తరుణ్ భాస్కర్ దాస్యం దేశంలోనే మొట్ట మొదటి ప్రొఫె షనల్ హైపర్-లోకల్ హైదరాబాద్ పికిల్ బాల్ లీగ్ లోని ఎనిమిది ఫ్రాం చైజీలలో ఒకటైన 'ది రాప్టర్స్' జట్టుకు కో-ఓనర్‌గా చేరారు. ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ కో-ఫౌండర్లు కౌశిక్ మానేపల్లి,దివ్య ప్రియాంక రెడ్డిలతో కలిసి ఆయన ఈ యాజమాన్య బృందంలో పాలుపంచుకున్నారు. అక్టోబర్ 10న హైదరాబాద్‌లో అధికారికంగా ప్రారంభమవుతున్న ఈ లీగ్‌లో భాగం కావడం పట్ల తరుణ్ భాస్కర్ ఆనందం వ్యక్తం చేశారు.'ది రాప్టర్స్'లో ఉన్న ఉత్సాహం, పట్టుదల తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. కౌశిక్ మానేపల్లి,తరుణ్ మాట్లాడుతూ సృజనాత్మకత జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. దివ్య ప్రియాంక రెడ్డి మాట్లాడుతూ ఆధునిక క్రీడలకు కొత్త అర్థం చెబుతున్న ఈ లీగ్‌లో భాగం కావడం గర్వకారణమని చెప్పారు. ఈ లీగ్ అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 13, 2025 వరకు రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో మ్యాచ్‌లను నిర్వహించనున్నారని వెల్లడించారు.

## బ్యాడ్మింటన్ లో సత్తా చాటిన శాన్వి లట్టాల



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : బెంగళూరులో కర్ణాటక బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 13 ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో నగరానికి చెందిన క్రీడా కారిణి శాన్వి లట్టాల అద్భుతం ప్రతిభను కనబరిచింది. సహచర క్రీడాకారిణి అన్య పుండిర్ తో జతకట్టి అండర్ 13 బాలికల డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రాకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఇండోర్ స్టేడియంలో ఆమెను పలువురు అభినందించారు. అనంతరం మ్యాచ్ పాయింట్ బ్యాట్మెంటన్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు మాట్లాడుతూ.. పది సంవత్సరాల వయస్సులోనే శాన్వి అండర్ 13 లో రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : రవికుమార్ యాదవ్





కొండాపూర్,మేజర్ న్యూస్ : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను,అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీలను నియమిస్తూ డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్,ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమ ల ఆధ్వర్యంలో రవికుమార్ యాదవ్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు విధిగా ప్రజా సమస్యలపై పోరాడాలని,వారికి సంబంధించిన ప్రతి బూతులో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలు ,ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా వారిని భారతీయ జనతా పార్టీలో చేరేలా కృషి చేయాలనీ అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో శేరిలింగంపల్లి డివిజన్ లో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి ,నాగమణి , వరలక్ష్మి , డివిజన్ జిఎస్ సత్యవాణి,బిజెవైఎం ప్రెసిడెంట్ మహేష్, డివిజన్ ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్,జిఎస్ అరవింద్ లను నియమించారు.

## వాహనాలకు పర్మిట్లు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు లేకపోతె కఠిన చర్యలు



మియాపూర్,మేజర్ న్యూస్ : లైసెన్స్ దగ్గర నుంచి రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోతే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ హెచ్చరించారు. శుక్రవారంమియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఆల్విన్ చౌరస్తా వద్ద స్థానిక ట్రాఫిక్ పోలీసులు, కొండాపూర్ ఎంవీఐ అధికారులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా కొండాపూర్ ఎంవీఐ, ఏఎంవీఐ మనోజ్, ఆర్‌టీఏ సిబ్బందితో కలిసి మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, ట్రాఫిక్ పోలీసులు ఆటో రిక్షాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పర్మిట్లు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు, ఔటాఫ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్లు వంటి వివరాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న 12 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.

## డైమెన్సిటీ 9500 చిప్‌సెట్‌తో అధునాతన ఏఐ అనుభవాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అధునాతన కృత్రిమ మేధ అనుభవాలే డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ లక్ష్యమని మీడియాటెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకు జైన్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు బిలియన్లకు పైగా కనెక్టెడ్ పరికరాలకు శక్తిని ఇచ్చే ప్రముఖ ఫాబ్‌లెస్ సెమీకండక్టర్ కంపెనీ మీడియాటెక్, కృత్రిమ మేధ (ఏఐ) భవిష్యత్తును మలిచేందుకు తన సాంకేతిక దిశను బలపరుస్తుందన్నారు. కంపెనీ టీఎస్ఎంసీతో కలిసి తదుపరి తరం ఫ్లాగ్‌షిప్ సిస్టమ్ ఆన్ చిప్ ను ఎన్2పీ ప్రాసెస్ టెక్నాలజీపై అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ చిప్ ఉత్పత్తి వచ్చే సంవత్సరం చివర్లో ప్రారంభం కానుందన్నారు. కంపెనీ తన తాజా ఫ్లాగ్‌షిప్ చిప్‌సెట్ 'డైమెన్సిటీ 9500'ను ఆవిష్కరించిందన్నారు. ఈ చిప్‌సెట్ తదుపరి తరం 5జీ స్మార్ట్‌ఫోన్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఇది ఆన్-డివైస్ ఏఐ, కన్సోల్ స్థాయి గేమింగ్ అనుభవం, అద్భుతమైన విద్యుత్ సామర్థ్యంతో మొబైల్ పని తీరును పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళ్తుంది.ఏఐ రోజు వారీ జీవితంలో కీలకంగా మారుతుందన్నారు. వినియోగదారులు మరింత తెలివైన, వేగవంతమైన, వ్యక్తిగత అనుభవాలను అందించడం, అదే సమయంలో విద్యుత్ సామర్థ్యాన్ని కాపాడే పరికరాలను ఆశిస్తున్నారని పేర్కొన్నారు. మా ఫ్లాగ్‌షిప్ డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ ఈ అవసరాలకు తగిన ఆన్-డివైస్ ఏఐ, అత్యున్నత పనితీరు, పవర్ ఎఫిషియెన్సీని అందిస్తోందన్నారు. 'ఇన్నోవేట్ టు ట్రాన్స్‌ఫార్మ్' అనే ఐఎంసీ 2025 థీమ్‌కు అనుగుణంగా, కనెక్టివిటీ, కంప్యూటింగ్, మల్టీమీడియా టెక్నాలజీల్లో మీడియాటెక్ తన దీర్ఘకాల నైపుణ్యాన్ని ప్రదర్శించిందని తెలిపారు.

## క్యాంపస్ రిటైలర్ల మీట్ 2025.. కొత్త స్నీకర్లు, మహిళల కలెక్షన్లను ప్రదర్శించిన క్యాంపస్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత దేశంలోని అగ్రగామి స్పోర్ట్స్, అథ్లెజర్ బ్రాండ్‌లలో ఒకటైన క్యాంపస్ యాక్టివ్ వేర్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తమ వార్షిక రిటైలర్ సమావేశం 2025ను నిర్వహించింది. ఈ సమావేశానికి 243 మందికి పైగా రిటైల్ భాగస్వాములు హాజరయ్యారు. ఛానల్ భాగస్వామి స్నేహలత అసోసియేట్స్ సహకారంతో ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. దీని థీమ్ "కలిసి కదలండి, కలిసి ఎదగండి. ఇది క్యాంపస్ ప్రధాన నినాదం "మూవ్ యువర్ వే"ను ప్రతిబింబిస్తూ, తమ రిటైల్ భాగస్వాములతో కలిసి ఎదగాలనే నమ్మకాన్ని బలపరిచింది. క్యాంపస్ యాక్టివ్‌వేర్ లిమిటెడ్ సీఈఓ నిఖిల్ అగర్వాల్ మాట్లాడుతూ, "మేము తయారుచేసే ప్రతి జత షూ కస్టమర్‌కు చేరినప్పుడే దానికి పూర్తి విలువ వస్తుంది. ఆ పనిని మా రిటైలర్లే సాధ్యం చేస్తున్నారు. ఈ సమావేశం కేవలం కొత్త ఉత్పత్తులను ప్రదర్శించడం మాత్రమే కాదు. ఇది మనం కలిసి చేస్తున్న ప్రయాణాన్ని, మారుతున్న కస్టమర్ల అభిరుచులను తెలుసుకోవడాన్ని వేడుక చేసుకోవడం. కొత్త ట్రెండీ స్నీకర్ల నుండి మహిళల అథ్లెజర్ వరకు, దేశవ్యాప్తంగా మా ఎదుగుదలకు మా భాగస్వాములే ముఖ్య ఆధారం" అని అన్నారు. ఈ బ్రాండ్, భారతదేశ రోజువారీ జీవనశైలికి సరిపోయేలా తయారుచేసిన వివిధ రకాల కొత్త ఉత్పత్తులను ప్రదర్శించింది. ఈ ఏడాది మొదట్లో నిర్వహించిన 'షూకేస్ 2025' మాదిరిగానే, ఈ సమావేశం కూడా ఉత్సాహంగా జరిగింది. ఇక్కడ లైవ్ డెమోలు, ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తమ కొత్త కలెక్షన్లను రిటైలర్లకు చూపించారు.

# ఇండియాలో కొత్త తరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల కేంద్రం తెలంగాణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ స్పెషలిస్టు స్టాఫింగ్ సంస్థ ఎక్స్‌ఫెనో తాజాగా విడుదల చేసిన "తెలంగాణ: ద నెక్స్ట్-జెన్ జీసీసీ పవర్‌హౌస్" అనే రిపోర్ట్ ప్రకారం, తెలంగాణ రాష్ట్రం ప్రపంచవ్యాప్తంగా వ్యాపార కేంద్రంగా వేగంగా ఎదుగుతోంది. అధిక నాణ్యత కలిగిన ప్రతిభావంతులు, వలస ధోరణులు మరియు విభిన్నమైన జీసీసీ రంగాల కలయిక ఈ వృద్ధికి దారితీస్తున్నాయని రిపోర్ట్‌లో పేర్కొంది.

గత మూడు సంవత్సరాలలో భారతదేశంలో స్థాపించబడిన కొత్త గ్రీన్‌ఫీల్డ్ జీసీసీలలో 40% హైదరాబాద్‌లోనే స్థాపించబడ్డాయి. అదే కాలంలో బెంగళూరు వాటా 33% మాత్రమే. ఇది తెలంగాణను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో వ్యూహాత్మక కేంద్రంగా నిలిపింది.

ప్రస్తుతం తెలంగాణలో 360కి పైగా జీసీసీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో 3.1 లక్షలకుపైగా నిపుణులు పనిచేస్తున్నారు, ఇది రాష్ట్రంలోని మొత్తం వైట్-కాలర్ వర్క్‌ఫోర్స్‌లో 14% కంటే ఎక్కువ.

ఎక్స్‌ఫెనో సహ వ్యవస్థాపకుడు కమల్ కరంథ్ మాట్లాడుతూ: "భారతదేశంలో తదుపరి తరం నెక్స్ట్-జెన్ జీసీసీ పవర్‌హౌస్‌గా తెలంగాణ వేగంగా ఎదుగుతోంది. నైపుణ్యం కలిగిన శక్తివంతమైన వర్క్‌ఫోర్స్ మరియు ప్రగతిశీలమైన మౌలిక సదుపాయాలు ఉన్నందున ఇది గ్లోబల్ సంస్థలకు ప్రధాన గమ్యస్థానంగా మారింది. హైదరాబాద్‌లోని ముందుచూపు కలిగిన వృద్ధి, ప్రభుత్వ మద్దతు విధానాలు మరియు 47 లక్షలకు పైగా వైట్-కాలర్ ప్రొఫెషనల్ బేస్ కారణంగా, ఇది అధిక విలువ గల కెపబిలిటీ సెంటర్లకు ఆహ్లాదకరమైన కేంద్రంగా మారింది. తెలంగాణలో ప్రతిభావంతుల ప్రవాహం, లీడర్‌షిప్ లోతు, వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్‌ఫీల్డ్ జీసీసీ విస్తరణ తదుపరి ఇన్నోవేషన్ ఆధారిత గ్లోబల్ ఆపరేషన్లను అంకర్ చేయడానికి దానిని సిద్ధం చేశాయి. ఎక్స్‌ఫెనో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డిజిగ్నేట్) ఫ్రాన్సిస్ పడమదన్ మాట్లాడుతూ తెలంగాణ జీసీసీ వృద్ధి కథ అనేక అంశాల కలయిక ఫలితం, ఉన్నత నాణ్యత గల టాలెంట్ పూల్, పోటీ ఖర్చు ప్రయోజనాలు మరియు టెక్, నాన్-టెక్ ఫంక్షన్‌లలో కేంద్రంగా పెరుగుతున్న ఖ్యాతి. మధ్యస్థ మరియు సీనియర్ స్థాయి ప్రతిభను ఆకర్షించగల, నిలుపుకోగల రాష్ట్రంగా తెలంగాణ గ్లోబల్ సంస్థలకు దీర్ఘకాల వ్యూహాత్మక ఎంపికగా నిలుస్తోంది."

రిపోర్ట్ ప్రకారం, తెలంగాణ జీసీసీ ఎకోసిస్టమ్ దేశంలో రెండవ అత్యధిక పాజిటివ్ టాలెంట్ బ్యాలెన్స్ (%ూదీ%) కలిగిన రాష్ట్రంగా నిలిచింది. 6,400 ప్రొఫెషనల్స్‌తో కర్ణాటక తర్వాతి స్థానంలో ఉంది. రాష్ట్రంలోని మొత్తం జీసీసీ టాలెంట్ పూల్‌లో 59% (1.82 లక్షలు) ఐటీ/ఐటీఈఎస్ రంగానికి చెందుతాయి, %దీఖీ×%, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్ రంగాలు వేగంగా ఎదుగుతున్నాయి.

రిపోర్ట్‌లో ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు: తెలంగాణలో 47.8 లక్షల వైట్-కాలర్ ప్రొఫెషనల్స్ అందుబాటులో ఉన్నారు, వీరిలో 23.3 లక్షల మందికి పైగా ఏడాది కంటే ఎక్కువ అనుభవం ఉంది. మహిళలు జీసీసీ వర్క్‌ఫోర్స్‌లో 33% ఉండగా, లీడర్‌షిప్ స్థాయిలో 19% ప్రాతినిధ్యం ఉంది. ఇన్‌బౌండ్-అవుట్‌బౌండ్ జాబ్‌సీకర్ నిష్పత్తి 4:1గా ఉండటం రాష్ట్ర ప్రతిభ ఆకర్షణ, నిలుపుదల సామర్థ్యాన్ని సూచిస్తోంది. ఇంజినీరింగ్ మరియు ఐటీ రోల్స్ మొత్తం జీసీసీ ఉద్యోగాలలో 57% ఆక్రమిస్తున్నాయి. తెలంగాణ జీసీసీ ఎకోసిస్టమ్ ఇప్పుడు ఐటీ పరిధిని దాటి, బహుళ-ఫంక్షనల్, సెక్టర్-అజ్నోస్టిక్ శక్తిగా ఎదిగింది. గ్లోబల్ ఆర్ అండ్ డి, ఫైనాన్స్, సప్లై చైన్, అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ వంటి విభాగాల చేర్చడం రాష్ట్ర ప్రతిభా వనరుల పరిపక్వతను లోతును ప్రతిబింబిస్తుంది. పడమదన్ పేర్కొన్నారు.

## కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ మలయాతో కలసి ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారత దేశంలోని ప్రముఖ పరిశోధన ఆధారిత విద్యా సంస్థలలో ఒకటైన కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ మరో ఘనత సాధించింది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ ప్రయోగశాలను "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ గా అప్‌గ్రేడ్ చేసినట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఈ కేంద్రాన్ని మలేషియా కాన్సులేట్, చెన్నైకి చెందిన కాన్సుల్ జనరల్ సరవణ కుమార్ కుమారవసగం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ వాన్ హలిజా బింటి అబ్ద్. మజిద్, హెడ్, లో డైమెన్షనల్ మెటీరియల్స్ రీసెర్చ్ సెంటర్ , యూనివర్సిటీ మలయా పాల్గొన్నారు. గౌరవ అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ తమిళ్ సెల్వి వెలయుధం హాజరయ్యారు. కేఎల్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజినీర్ కొనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనతో గ్లోబల్ రీసెర్చ్ ఇంటిగ్రేషన్, ఇన్నోవేషన్ ఆధారిత విద్యాపై మా నిబద్ధత స్పష్టమవుతోంది. యూనివర్సిటీ మలయాతో భాగస్వామ్యం ఫ్లెక్సిబుల్ మరియు సస్టైనబుల్ టెక్నాలజీల అభివృద్ధికి తోడ్పడడమే కాక, విద్యార్థులు మరియు అధ్యాపకులకు ప్రపంచ స్థాయి మేధావులతో కలిసి పనిచేసే అవకాశాన్ని కల్పిస్తుంది" అని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన ప్రెస్టో ఇండియా



### అత్యుత్తమ దుస్తుల సంరక్షణ సేవలు కోసం ప్రెస్టో హైదరాబాద్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా దుస్తులు, యాక్సెసరీస్ సంరక్షణలో అగ్రగామిగా పేరుపొందిన ప్రెస్టో ఇండియా తొలిసారిగా హైదరాబాద్ నగరంలో అడుగుపెట్టింది. బంజారా హిల్స్, హైటెక్ సిటీలో కొత్తగా రెండు స్టోర్లు ప్రారంభమవడంతో, తెలంగాణలో ప్రెస్టో విస్తరణకు ఇది ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. పర్యావరణానికి అనుకూలంగా ఉన్న అత్యుత్తమ నాణ్యత సేవలను అందించడమే సంస్థ లక్ష్యం. ప్రెస్టో ఇండియా ఇప్పటికే ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం, ఢిల్లీ ఎన్ సి ఆర్, బెంగళూరు ప్రాంతాల్లో 50కి పైగా స్టోర్లను నడుపుతోంది. "ప్రతీ ఒక్కరూ ప్రెస్టో అవసరం కలిగి ఉంటారు లుక్ గుడ్ %�d% ఫీల్ గ్రేట్ " (బాగా కనపడండి గొప్పగా భావించండి )అనే నినాదంతో దేశంలో అత్యుత్తమ దుస్తుల సంరక్షణ సంస్థగా ప్రెస్టో నిలిచింది. సంస్థ అందించే సేవల్లో డ్రై క్లీనింగ్, లాండ్రీ, దుస్తుల మార్పులు (అల్టరేషన్), షూ, బ్యాగ్ సంరక్షణ, మరమ్మత్తు సేవలు వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న ప్రెస్టో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ య్వో మెట్‌జెలార్ మాట్లాడుతూ "ప్రపంచ ప్రఖ్యాత ప్రెస్టో అనుభవాన్ని హైదరాబాద్ ప్రజలకందించడం మా ఆనందకర క్షణం. ప్రెస్టోలో మా ప్రధాన లక్ష్యం ఎప్పుడూ అత్యుత్తమ నాణ్యత, నైపుణ్యంతో కూడిన సిబ్బంది, ఆధునిక సాంకేతికత, స్థిరత్వం కలిగిన సేవలు అందించడమే. ఆ దిశగా బంజారా హిల్స్, హైటెక్ సిటీ స్టోర్లు మా అభివృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తాయి." అని అన్నారు. ప్రెస్టో ఇండియా మార్కెటింగ్ హెడ్ దిపికా గావంకర్ మాట్లాడుతూ "హైదరాబాద్ వాసులు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన దుస్తుల సంరక్షణ సేవలను పొందడానికి పూర్తిగా అర్హులు. వారికి తగిన సౌలభ్యం, నాణ్యతతో కూడిన సేవలు అందించడమే మా లక్ష్యం. వారి నమ్మకాన్ని పొందుతామని విశ్వసిస్తున్నాం." అని ఆశా భావం వ్యక్తం చేశారు పర్యావరణహిత పద్ధతులపై ప్రెస్టో దృష్టిప్రెస్టో ఇండియా తన సేవలలో పర్యావరణ హిత పద్ధతులు పాటించడం ద్వారా ప్రత్యేకతను సాధించింది. మృదువైన క్లీనింగ్ విధానాలతో అత్యాధునిక పరికరాలను ఉపయోగించడం ద్వారా దుస్తుల జీవిత కాలాన్ని పెంచుతూ, వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తుంది.

# సోషల్ గేమింగ్‌లో పాలసీ సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేసిన గేమ్ డెవలపర్

**అమీర్ పేట,మేజర్ న్యూస్:భారతదేశంలో వీడియో గేమ్స్ ఉండస్ట్రీ ప్రమోషన్,**

అభివృద్ధి కోసం గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాలసీ సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.ఇది వీడియో గేమ్స్ పరిశ్రమతో ప్రభుత్వ సంస్థల మధ్య నిర్మాణాత్మక అనుసంధానానికి నాంది పలికింది.ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఏర్పాటు చేయబడిన ఈ పాలసీ సెక్రటేరియట్, వీడియో గేమ్‌ల పరిశ్రమకు మార్గదర్శక పాత్ర పోషిస్తుంది.అంతేకాకుండా ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే విధానాలను రూపొందించడానికి, పెద్ద వీడియో గేమ్ పరిశ్రమ ప్రయోజనాలను రక్షించడానికి తోడ్పాటును అందిస్తుంది.భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వీడియో గేమింగ్ పర్యావరణ వ్యవస్థలో స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేసే పరిశ్రమ యొక్క ఏకీకృత గొంతుకగా పనిచేస్తుంది.ఇటీవల పార్లమెంటులో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు "ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 ప్రమోషన్, నియంత్రణ"ను ఆమోదించబడిన సమయంలో ఈ కీలకమైన పాలసీ సెక్రటేరియట్ వచ్చింది.ఇది భారతదేశ డిజిటల్ ఎంటర్‌టైన్మెంట్ ఆర్థిక వ్యవస్థను రూపొందించడానికి ప్రభుత్వం నిబద్ధతతో పునరుద్ధరించిన ప్రక్రియ.ఈ నేపథ్యంలోనే జీడీఏఐ హేమంత్ కూమర్‌ను ప్రభుత్వ వ్యవహారాలు,పబ్లిక్ పాలసీ డైరెక్టర్‌గా నియమించింది, అంతేకాకుండా కొత్తగా స్థాపించబడిన పాలసీ సెక్రటేరియట్‌కు అధిపతిగాను నియమించింది.ఈ సందర్భంగా జీడీఏఐ చైర్‌పర్సన్ శ్రీధర్ ముప్పిడి

GDAI GAME DEVELOPER ASSOCIATION OF INDIA

మాట్లాడుతూ..,"జాతీయ స్థాయి నియంత్రణ అథారిటీని స్థాపించడంలో,సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ కింద ఆన్‌లైన్ సోషల్ గేమ్‌లను ఒక ప్రత్యేక వర్గంగా గుర్తించడంలో ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల చర్యను మేము స్వాగతిస్తున్నాము.స్టార్టప్‌లకు అధికారం ఇచ్చే,ఎగుమతులను ప్రోత్సహించే ముఖ్యంగా సాంస్కృతికంగా గొప్ప బాధ్యతాయుతమైన వీడియో గేమ్ అభివృద్ధికి భారతదేశాన్ని ప్రపంచ కేంద్రంగా ఉంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఏకీకృతం చేయబడింది.ఈ ఆవిష్కరణ-స్నేహపూర్వక నిబంధనలను రూపొందించడానికి జీడీఏఐపాలసీ సెక్రటేరియట్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుంది" అని తెలిపారు.సచివాలయం ద్వారా,చట్టబద్ధమైన వీడియో గేమ్‌ల తప్పు వర్గీకరణను నివారించడానికి స్టేక్స్ మరియు వర్చువల్ వస్తువుల చుట్టూ ఉన్న నిర్వచనాలలో స్పష్టతను నిర్ధారించడానికి, అమలు చేయడంలో తగిన రక్షణల కోసం వాదించడానికి, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా బాధ్యతాయుతమైన,సృజనాత్మక వృద్ధికి మద్దతు ఇవ్వడానికి కూడా పని చేస్తుంది.

## పూణే ఈ-స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్‌కు మర్చంట్ బ్యాంకర్ హోదా

PESB®
Your trust is our capital
Pune E-Stock Broking Limited

అమీర్ పేట,మేజర్ న్యూస్: పూణే ఈ-స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ కు కార్పొరేట్ బ్రోకింగ్ హౌస్, మర్చంట్ బ్యాంకర్‌గా హోదా లభించింది.అందుకు సెబీ ఆమోదం పొందినట్లు సంస్థ ప్రకటించింది.ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీ ఇప్పుడు రిజిస్ట్రేషన్ నంబర్ ఐఎన్ఎం000013323తో సెబీ రిజిస్టర్డ్ మర్చంట్ బ్యాంకర్‌గా మారిందని వెల్లడించారు.ఇటీవల కంపెనీ బోర్డు వివిధ ప్రమోటర్, నాన్ ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన 20,00,000 కన్వర్టిబుల్ వారెంట్ల కేటాయింపును కూడా ఆమోదించిందని వివరించారు.ఆర్థిక సంవత్సరం 25 (కాన్స్) తో ముగిసిన పూర్తి సంవత్సరానికి, కంపెనీ మొత్తం ఆదాయం రూ. 7664.38 లక్షలుగా నివేదించగా,దాని పీబీటీ 49.17శాతం పెరిగి రూ. 2492.92 లక్షలకు చేరిందన్నారు.పీఏటీ 51.58శాతం పెరిగి రూ.1918.50 లక్షలకు చేరుకుందన్నారు.2007లో స్థాపించబడిన పూణే ఈ-స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతికత,సమగ్ర మార్కెట్ పరిశోధనను ఉపయోగించి క్లయింట్‌లకు వారి పెట్టుబడి లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందని తెలిపారు.

# అధికారం ఎవరు ఇచ్చారు ?



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : జిహెచ్ఎంసి అధికారులు తమ జీతాలతో సంతృప్తి చెంద లేదు. అదనపు ఆదాయం పొందడానిక జిహెచ్ఎంసి అధికారులు మౌఖిక అనుమతులు ఇస్తారు స్థానిక నివా సితులు. ఈ రకమైన నిర్మాణాలు జరిగితే నివాస ప్రాంతం వాణిజ్య ప్రాం తాలుగా మారు తుందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పార్కింగ్ సమస్యలు తలెత్తుతాయి మరియు అది రోజువారీ సమస్యలను కలిగిస్తుంది. జిహెచ్ఎంసి అధికారులు జీతాలతో సంతృప్తి చెందలేదని, అందుకే ఈ రకమైన అనధికార నిర్మాణాలకు మౌఖిక అనుమతులు ఇస్తున్నారని స్థానిక నివాసితులు చెబుతున్నారు. జిహెచ్ఎంసి నుండి ఉన్నత అధికారులు కూడా తుది అనుమతి ఇచ్చారు అది స్థానిక నివాసితుల ప్రకటన.

## సైబరాబాద్‌లో ట్రాఫిక్ మార్షల్స్ కు ఘనంగా సన్మానం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ట్రాఫిక్ మార్షల్స్ స్వచ్ఛంద సేవకులని డా. గజరావు భూపాల్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ అన్నారు. ఎస్‌సిఎస్‌సి ట్రాఫిక్ మార్షల్స్ ను శుక్రవారం గచ్చిబౌలిలోని సిపి కార్యాలయంలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (%ూజూజ%) మరియు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ (%జ్యూ%) సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో 135 మంది ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. గజరావు భూపాల్ మాట్లాడుతూ ఎండ, వర్షం పడుతున్నా ట్రాఫిక్ మార్షల్స్ విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ మార్షల్స్ నిబద్ధత అభినందనీయమని అన్నారు. ఎస్‌సిఎస్‌సి సీఈఓ నవేద్ ఆలం ఖాన్ మాట్లాడుతూ మార్షల్స్ వల్ల కీలకమైన జంక్షన్లలో రద్దీని గణనీయంగా తగ్గించిందని మొత్తం ట్రాఫిక్ క్రమశిక్షణను మెరుగుపరిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మద్దతుతో అన్ని ట్రాఫిక్ మార్షల్స్‌కు హెల్మెట్లు %d% యుటిలిటీ కిట్‌లను పంపిణీ చేశారు. మార్షల్స్‌ను స్పాన్సర్ చేస్తున్న అన్ని కంపెనీల సహకారాన్ని వారు నిరంతరం అందిస్తున్నందుకు ప్రశంసించారు.అత్యుత్తమ పనితీరు కనబరిచిన ట్రాఫిక్ మార్షల్స్‌ను సత్కరించడం సైబరాబాద్ ఐటీ కారిడార్‌ను సురక్షితంగా సున్నితంగా మార్చడంలో మార్షల్స్ సహకార భాగస్వాముల పాత్రను %ూజూజ జజూ% నవేద్ కృతజ్ఞతలు తెలిపారు.

**రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్స్ అడ్డుకున్నారు : ప్రొ.ఎం.భాగయ్య ఆరోపణ**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్స్ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం అడ్డుకున్నారని తెలంగాణ బిసి-ఎ కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఎం.భాగయ్య ఆరోపించారు. 42 శాతం బిసి రాజకీయ రిజర్వేషన్ లపై హైకోర్ట్ గురువారం ఇచ్చిన స్టే రాష్టంలో రెండు కోట్ల మంది హృదయాలను గాయపరచిందని అన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ దేశోద్ధారాక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైకోర్ట్ న్యాయవాది సుదర్శన్ తో కలసి ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బిసి లకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్స్ లలో బిసి కులాల దమాషా ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ చేసి రిజర్వేషన్స్ కేటాయించాలని అన్నారు. అత్యంత వెనుకబడ్డ బిసి లకు రాజకీయ రిజర్వేషన్స్ ఇవ్వడంలో తప్పేముందని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ లో కోర్టులు జోక్యం చేసుకోరాదని అన్నారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి కంటె రాంచందర్, గౌరవాధ్యక్షులు గడప శ్రీహరి, కోశాధికారి అంబటి సుధాకర్, న్యాయ సలహాదారు రామానంద స్వామి, నరేందర్ రావు నాయి, మహేందర్ రావు నాయి, పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తాం

హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లేష్ ముదిరాజ్, బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 47వ ఆల్ ఇండియా రైల్వే కబడ్డీ (మహిళల) ఛాంపియన్‌షిప్‌పోటీలో విజేతగా నిలిచిన దక్షిణ మధ్య రైల్వే మహిళల కబడ్డీ జట్టు




దుండిగల్ మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జట్టు 25–19 తేడాతో సౌత్ ఈస్టర్న్ రైల్వేను ఓడించింది. సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, దక్షిణ మధ్య రైల్వే మహిళల జట్టు సౌత్ ఈస్టర్న్ రైల్వే ను ఓడించి 47వ ఆల్ ఇండియా రైల్వే మహిళా కబడ్డీ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఈ పోటీలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 3వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై దక్షిణ మధ్య రైల్వే మహిళా జట్టుకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. జట్లకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. జనరల్ మేనేజర్ విజేతలను అభినందించారు. అన్ని జట్ల క్రీడా స్ఫూర్తి, నిజాయితీని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ , దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ %ః% ఫైనాన్షియల్ అడ్వైజర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/స్టోర్స్ %ః% వర్క్‌షాప్ పి. కోటేశ్వరరావు, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, విభాగాల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, క్రీడా సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సంవత్సరం, మొత్తం తొమ్మిది జట్లు – సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఆతిథ్య దక్షిణ మధ్య రైల్వే – లీగ్-కమ్-నాకౌట్ ప్రాతిపదికన అక్టోబర్ 07 నుండి 10 వరకు నిర్వహించిన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాయి.

## ముడుపులు ఇవ్వకపోవడంతోనే మాపై ఆరోపణలు : బిల్డర్ వెంకటేశ్వరరావు



దుండిగల్ మేజర్ న్యూస్ : ముడుపులు ఇవ్వకపోవడంతోనే మాపై ఆరోపణలు చేస్తున్నారని బిల్డర్ వెంకటేశ్వరరావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గందుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ జి ఎల్ సి విల్లాస్ కమ్యూనిటీలో సర్వేనెంబర్ 170/3లో గల తన 150 గజాల స్థలంలో భవన నిర్మాణానికి దుండిగల్ మున్సిపాలిటీ నుండి జూన్ 23న అనుమతులు తీసుకోవడం జరిగిందని బిల్డర్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనకు తెలిపారు. దీంతో పాటు మరో రెండు భవన నిర్మాణాలకు తాను మున్సిపాలిటీ నుండి అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అయితే తాను భవన నిర్మాణాన్ని ప్రారంభించగా కొందరు ప్రైవేటు వ్యక్తులు 170/4 లో కత్వ చెరువు బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇందులో 170/3 సర్వేనెంబర్ కూడా ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దీంతో మున్సిపాలిటీ సిబ్బంది గత 3 రోజుల క్రితం సైట్ పరిశీలించి మాకుఅనుకూలంగా అన్ని సరిగా ఉన్నాయని చెప్పి వెళ్లిపోయరన్నారు.

ఏలాంటి నోటీసులు అందజేయకుండా..

మున్సిపల్ పట్టణ ప్రణాళిక చైన్ మెన్ సతీష్ ఏలాంటి నోటీసులు అందజేయకుండా శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలోనే పుట్టింగ్ దశలో ఉన్న నిర్మాణాలను మట్టితో జెసిబితో పూడ్చి వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 8న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వేనెంబర్ 170/3లో సర్వే చేయడం జరిగిందని, అధికారులు ఈ నిర్మాణాలకు బఫర్ జోన్ పరిధిలో రాదని తేల్చి చెప్పడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు సిబ్బంది ఇవేవీ పట్టించుకోకుండా సర్వేనెంబర్ 170/3లో తన నిర్మాణాలను జెసిబితో పూడ్చడం ఏ మాత్రం సరికాదని అన్నారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, ఒకవేళ మున్సిపాలిటీ అధికారులు ఏదైనా ఫిర్యాదులు ఉంటే తమకు ముందుగా నోటీసులు జారీ చేస్తే తామే మా అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావు చొరవతో నీటి సమస్య పరిష్కారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చొరవ, సంపూర్ణ సహకారంతో వడ్డెర బస్తిలో నీటి సమస్య పరిష్కారమైందని మాజీ కౌన్సి లర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం మైనంపల్లి హన్మంతరావు ఆదేశా ల మేరకు వారు, నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రె స్ నాయకులతో కలిసి జేజే నగర్ వడ్డెర బస్తి లో పర్యటించారు. ఈ సందర్భంగా పవర్ బోర్ వెల్ మర మ్మత్తు పనులను వారు పరి శీలించారు. అనంతరం ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ, గత 25 రోజుల క్రితం ఈ పవర్ బోర్ చెడపో వడంతో స్థానికులు వాడుక నీటి కోసం తీవ్ర ఇబ్బందు లు పడుతుండటంతో ఈ సమస్యను తాము మైనంపల్లి హన్మంతన్న దృష్టికి తీసుకు వెళ్లా మన్నారు. దీనికి ఆయన వెంటనే స్పందించి, ఈ పవర్ బోరుకు కొత్త మోటర్ ఏర్పాటు చేసి, బోరును వినియోగంలోకి తీసుకుని వచ్చి ప్రజలకు నీటిని అందజేయాలని ఆదే శించారన్నారు. మైనంపల్లి ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి కొత్త మోటర్ బిగించారని వారు తెలిపారు. తమ బస్తీలో వాడుక నీటి సమస్యను పరిష్కరించి నందుకు స్థానికులు మైనంపల్లి హన్మంతరా వుకు, 136 డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్, కుట్టి శ్రీను, రాఘవన్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, జనరల్ సెక్రటరీ ప్రవీణ్, జాన్సన్, రాజు, చెన్నారెడ్డి, మహేష్ గుప్తా, మహిళా ప్రెసిడెంట్ ప్రభ, జనరల్ సెక్రటరీ సుధానాయు డు, మల్లిక, విజయలక్ష్మి, కోటేశ్వరి తదితరు లు పాల్గొన్నారు

## బీజేపి పార్టీ కార్యాలయం ప్రారంభం

### కష్టపడి కాదు ఇష్టపడి పని చేయండి : ఎంపి.రఘునందన్‌రావు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్‌కు రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపొందాలంటే అందరం కష్టపడి అని కాకుండా ఇష్టపడి పని చేయాల్సిన అవసరముందని నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, ఎంపి రఘునందన్ రావు ఆ పార్టీ బూత్ కమిటీ సభ్యులకు, నేతలకు సూచించారు. ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లకు సంబంధించి పార్టీ కార్యకర్తల సౌకర్యం మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సారధినగర్ సొసైటీలో పార్టీ నేతలతో కలిసి రఘునందన్ రావు శుక్రవారం బీజేపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను కష్టాలు పెడుతున్న అరాచక పాలన అంతమై ప్రజలకు తగు న్యాయం జరుగాలంటే జూబ్లీహిల్స్‌లో కమలం విజయంతో ఆ దిశగా అడుగులు పడుతాయని బూత్ స్థాయి నాయకులకు సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అభ్యర్థులు ఉన్నారు, కార్యాలయం లేదు ఇక్కడ మనం ముందుగా ఆఫీస్‌ను ఏర్పాటు చేసుకున్నాము కమలం పార్టీ తరఫునా అభ్యర్థి ఎవ్వరైనా బీజేపి పార్టీ గెలుపే మన లక్ష్యం. వార్డు, డివిజన్, నియోజకవర్గం గెలువాలంటే ముందుగా బూత్‌లో ఓట్లు పడాలి ఇందుకు మీ కృషి పార్టీకి ఎంత మేలు చేస్తుందో గుర్తు ఎరుగాలని బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. గతంలో 4 ఉన్న కార్పొరేటర్ల స్థానంలో నేడు 48కి చేరామంటే బీజేపి పార్టీపై భాగ్యనగర ప్రజలు ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థమవుతుంది. నిత్యం 4 గంటలు శ్రమించి ప్రతీ ఓటర్ వివరాలను సేకరిస్తే మనకు తప్పకుండా మంచి ఫలితం దక్కుతుంది. ఆ దిశగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో ఎక్కువ శాతం హిందువులు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి. మహంకాళీ జిల్లా అధ్యక్ష్యులు భరత్ గౌడ్, కార్పొరేటర్లు సరళ, సుచరిత, నేతలు అట్లూరి రామకృష్ణ , శ్యాంసుందర్ గౌడ్ , కిలారి మనోహర్, ప్రేంకుమార్, బోరబండ డివిజన్ అధ్యక్ష్యులు కొత్త వెంకటేష్ , ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు విజయ్, పార్టీ నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సజ్జనార్‌ను కలిసిన 129 డివిజన్ కోశాధికారి వెంకీ నేత




కొంపల్లి మేజర్ న్యూస్ : నాలుగేళ్ల పాటు ఆర్టీసీ ఎండీగా తనదైన ముద్రవేసిన వీసీ సజ్జనార్.. ఇప్పుడు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే పలువురు ఐపీఎస్‌లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేయగా.. సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీగా నియమించిన విషయం తెలిసిందే.. హైదరాబాద్ పోలీస్ వ్యవస్థలో ఎన్నో ఎన్నెన్నో గొప్ప పదవులను పొంది, అలాగే ఆర్టీసీ వ్యవస్థలో భాగం అయ్యి అక్కడ కూడా తమ ప్రతిభను చాటి, తిరిగి పోలీస్ శాఖలో సీపీగా జాయిన్ ఆయనటువంటి విసి సజ్జనార్ ని శుక్రవారం 129 డివిజన్ కోశాధికారి వెంకీ నేత, మిత్రులు అభి గౌడ్ సాయి గౌడ్ లు కలిశారు. ఈ సందర్భంగా విసి సజ్జనార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విసి సజ్జనార్ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతలు కాపాడడంలో ఎవరైనా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.

## తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో విదేశాల్లో ఘనంగా ముగిసిన మెగా బతుకమ్మ పండుగ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: భారతీయ సంస్కృతి, సం ప్రదా యాలను చాటుతూ మన పండు గలను నిర్వ హించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని ది తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకులు పైళ్ళ మల్లారెడ్డి,ఏ.సి.చైర్ డా. విజయ్‌పాల్‌రెడ్డి,టి.టి.ఎ.అధ్యక్షులు నవీన్‌రెడ్డి మల్లిపెద్దిలు అన్నారు. టి.టి.ఏ. ఆధ్వర్యంలో అమెరికా దేశంలోని 15 రాష్ట్రాల్లో మెగా బతుకమ్మ పండుగ వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో న్యూయార్క్,ఇండియానా పోలీస్,చార్లెట్,న్యూ జెర్సీ అట్లాంటా, సియాటిల్,డల్లాస్,ఆరిజోనా, టాంప,బోస్టన్, ఫిలిదెల్ఫియా,అలబామా, మియామీ,పోర్ట్ ల్యాండ్ రాష్ట్రాల్లో ఈ మెగా బతుకమ్మ పండుగ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ రాష్ట్రాల్లో నివసించే తెలుగు ప్రజలు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సవంగా బతుకమ్మను ఆడి,తెలుగు పండుగ విశిష్టతను నెలకొల్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన అలా భామ చాప్టర్‌ను ఇటీవలే ప్రారంభించిన మియామీ చాప్టర్ ఈసారి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో విశేషతను చాటుకుంది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నేషనల్ బతుకమ్మ అడ్వయిజర్ కవితారెడ్డి,ప్రధాన కార్యదర్శి శివారెడ్డిలు, కొల్లా చేసిన అమూల్యమైన కృషిని అందిస్తున్న టి.టి.ఏ. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెల్లాలి

- ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు వివరించాలి
- నవీన్ యాదవ్‌ను మెజారిటీతో గెలిపించాలి
- ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు పొన్నం ప్రభాకర్,
- గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని దీనికి సంబంధించి మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ, సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి భేటీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి వివరించాలని కోరారు. అలాగే ఆరు గ్యారంటీలు మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుబరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15 వేల పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేల సాయం వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు 500 బోనస్ వంటి పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

## కోటి శ్రీధర్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్:గో సంరక్షణకోసం ఎంతో కృషి చేస్తున్న కోటి శ్రీధర్‌ను శుక్రవారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిథేష్ జాగిర్దార్‌లు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టి.టి.డి. గౌ సంరక్షణ శాల ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులుగా నియమితులు అయిన గోశాల సేవా సమితి కార్యదర్శి బాలకృష్ణనుకూడ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జస్మత్ పటేల్,బాలకృష్ణ గురుస్వామి,రితేష్ జాగిర్దార్,వెంకటేష్,శ్రీనివాస్,మల్లేష్ గౌడ్,రాఘవేంద్ర,మానిక్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్మత్ పటేల్ మాట్లాడుతూ కోటి శ్రీధర్ గో రక్షణకోసం ఎంతో సేవలు అందిస్తున్నారని,ఆయనకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మరింత లభించాలని ఆయన ఆకాంక్షించారు.